నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
గురువారం | ఏప్రిల్ 25, 2024 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలి : అశ్వినీ తానాజీ వాకాడే



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక వసతులు కల్పించాలని ఏఆర్‌ఓ, బల్దియ కమిషనర్ అశ్వినితానాజీ వాకడే అన్నారు. బల్దియ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ ఎన్నికల సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఆర్‌ఓ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నియోజక పరిధిలోని ప్రజల్లో ఎన్నికల అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి బల్దియా ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూం, టోల్ ఫ్రీ నంబర్ 9701999645 ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరంగల్ తూర్పు నియోజక వర్గ పరిధిలో 230 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సౌకర్యార్థం కనీస మౌళిక వసతులు మే నెల మొదటివారంలోగా పూర్తి చేయాలన్నారు. ర్యాంపులు, కుర్చీలు, ఫర్నీచర్ ఎలక్ట్రిసిటీతోపాటు తాగునీటి వసతి ఉండేలా చూసుకోవాలని, వేసవి కాలం దృష్ట్యా ఓటర్లకు నీడను కల్పించేలా, వారం రోజుల ముందే వెబ్‌కాస్టింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేయాలన్నారు.

నియోజకవర్గ పరిధిలో 46 ప్రైవేటు పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు ఉండేలా చూడాలని, మరుగుదొడ్ల స్థితిగతులను పరిశీలించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో నోడల్ అధికారులు అజిత్‌రెడ్డి, విజయలక్ష్మీ, రవికుమార్, మానస, సూపరింటెండెంట్ బాకం సంతోష్, ఎన్నికల డీటీ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

నిర్దేశిత ప్రమాణాల ప్రకారమే భవన నిర్మాణాలు చేపట్టాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. నగర వ్యాప్తంగా పలు భవన నిర్మాణాల అనుమతుల మంజూరు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల అందజేత కోసం పలువురు నగర వాసు లు దరఖాస్తులు చేసుకున్న నేపథ్యంలో బుధవారం క్షేత్ర స్థాయిలో కమిషనర్ పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ పరిధిలోని గోపాల్ పూర్, భీమారం కిట్స్ కళాశాల ప్రాంతంలో భవన నిర్మాణ అనుమతుల కోసం, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ కోసం హన్మకొండ పరిధి లోని సిద్ధార్థ నగర్, ప్రకాష్‌రెడ్డిపేటతోపాటు వరంగల్ పరిధిలోని శంభునిపేట ప్రాంతంలో కమీషనర్ పర్యటించి నిర్మాణాలు చేపట్టిన భవనాలు నిర్దేశిత ప్రమాణాలు పాటించారో లేదో తెలుసుకోవడానికి కొలతలతో పరిశీలించి నిర్ధారించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ టీఎస్ బిపాస్ లో సూచిం చిన విధంగా ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టే భవనాలకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న సిఎంహెచ్‌ఓ డా. రాజేష్, టౌన్ ప్లానింగ్‌అధికారి బషీర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు భాషా నాయక్, భీమయ్య కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధిచెప్పాలి : చల్లా



నవతెలంగాణ-గీసుగొండ

అరచేతిలో వైకుంఠం చూపించే కాంగ్రెస్‌కి, మత విద్వేషాలు లేపే బిజెపికి లోక్‌సభ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. 15వ డివిజన్ గొర్రెకుంటలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో చల్లా మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తానని మరోసారి ప్రజలను మోసం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెర లెపారని అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో బీ ఆర్ ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్‌ను అధిక మెజార్టీ తో గెలిపించుకోవాలన్నారు. బిజెపి మతతత్వ పార్టీ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు,చింతం సదానందం,సుంకరి శివ,గోలి రాజయ్య, వీరగోని రాజు కుమార్,దొంగల రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్‌లో అక్షితకు స్టేట్ ర్యాంక్



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేటకు చెందిన ఎర్రబోయిన అక్షిత అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ బైపీసీ మొదటి సంవత్సరం లో 440/438 స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. హైదరాబాద్ వశిష్ట జూనియర్ కాలేజ్ లో చదువుతున్న అక్షిత 10 వ తరగతి డఫోడిల్స్ హైస్కూల్ స్కూల్ టాపర్ గా నిల్చింది. విద్యార్థిని అక్షితను కాలేజ్ ,స్కూల్ యాజమాన్యం, నర్సంపేట కు స్టేట్ ర్యాంక్ రావడం పట్ల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువజన, సంఘాల సమాఖ్య ప్రతినిదులు అభినందించారు.


నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యక్తి మరణించిన అనంతరం నేత్రదానం చేయడం వల్ల ఇద్దరు అంధులకు చూపు వస్తుందని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి అన్నారు. బుధవారం ఎంజీఎం హాస్పిటల్ లో హనుమకొండలోని బాలసముద్రం (అంబేద్కర్ కాలనీ) ప్రాంతానికి చెందిన మామిడిపల్లి వెంకటమ్మ (65) అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యుల అంగీకారంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది నేత్ర సేకరణ నిపుణులు లక్ష్మణ్ ద్వారా వెంకటమ్మ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ నేత్రదానం సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. ఈ సందర్భంగా సమాజ హితం కోసం నేత్రదానానికి అంగీ కరించిన వెంకటమ్మ కుటుంబ సభ్యులు బిక్షపతి, సుధాకర్ లకు అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేసి నేత్రదాన సర్టిఫికెట్ అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు రాజమౌళి, ఉపేందర్ రెడ్డి, శంకర్‌రావు, రాజేంద్రప్రసాద్, సంజీవరావు, కేదారిలు పాల్గొన్నారు.

నీటిఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-ఖానాపురం

వేసవి కాలంలో మండల ప్రజలకు నీటి ఎద్దటి తలెత్తకుండా స్వచ్ఛమైన మంచినీరును అందించే విధంగా తగుచర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి అశోక్ అన్నారు. ఈ సందర్భంగా వారు బుధవారం మండల కేంద్రాన్ని, బుధరావుపేట గ్రామాలను సందర్శించి పరిశీలించారు. పరిశీలనలో భాగంగా గ్రామంలో మంచినీటి సరఫరాకి సంబంధించిన వాటర్ ట్యాంకులను, బోరు బావులను సందర్శించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులను గ్రామ ప్రజలకు నీటి సరఫరా చేయు విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రజలకు అవసరమైన నీటిని సరైన సమయంలో సరఫరా చేయాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి వేసవి కాలంలో మంచినీటి సరఫరాకై కేటాయించిన రిజిస్టర్లను పరిశీలించారు. మంచినీటి సరఫరాకు సంబంధించి ప్రతిరోజు రిజిస్టర్ లను అప్డేట్ చేసుకోవాలని సూచించారు.

మంచినీటి సరఫరా లో ఎలాంటి సమస్యలు తలెత్తిన ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుప్రజ, దోమల రజిత, బిల్ కలెక్టర్ ప్రసాద్, ఆఫీస్ సబర్డినేట్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

టెండర్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

హనుమకొండ ములుగు రోడ్లోని బాలికల పారి శ్రామిక శిక్షణ సంస్థలోని ఐటీఐ స్మార్ట్ అగ్రిక ల్చర్ టెక్నీషియన్, డ్రోన్ టెక్నీషియన్ కోర్సుల్లో వివిధ వస్తువులు టూల్స్, ఎక్విప్మెంట్, మిషనరీ కొను గోలు చేసేందుకు ఆన్లైన్ వెబ్సైట్ http://tend er.telangana.gov.in ద్వారా టెండర్లను ఆహ్వా నిస్తున్నట్లు ఐటీఐ (బాలికలు) వరంగల్ ప్రిన్సిపాల్ జి.సక్కు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ల స్వీకరణకు చివరి తేది ఈనెల 29 ఉదయం 11 గంటల వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవా లని తెలిపారు.

వరంగల్‌పై వరాల జల్లు ... అభివృద్ధి బాధ్యత నాదే..





- జనజాతరలో సీఎం రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ నేతలకు మతపిచ్చి పట్టిందని, దేవుడు గుడిలో వుండాలె, భక్తి గుండెల్లో వుండాలె..మతం పేరిట రెచ్చగొట్టేటోళ్లకు గుణపాఠం చెప్పాలని టిపిసిసి అధ్యక్షులు, సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం హన్మకొండ జిల్లా మడికొండలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ జనజాతర సభకు హన్మకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా అభివృద్ధి బాధ్యత నాదేనని, ఉమ్మడి వరంగల్‌లోని రెండు పార్లమెంటు నియోజకవర్గాలు వరంగల్, మహబూబాబాద్‌లలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి పదేళ్ల అధికారంలో వున్నా విభజనచట్టంలో ఇచ్చిన హామిలను మోదీ అమలు చేయలేదన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మహారాష్ట్ర లాతూరుకు తరలించాడన్నారు. పదేండ్లలో ఏమి చేయలేని బిజెపి నేతలు ఇప్పుడు ఓట్లు అడగడానికి వస్తున్నారన్నారు. బిజెపి నేతలకు మతపిచ్చి పట్టిందన్నారు. మతం పేరిట రెచ్చకొట్టేవాళ్లకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

వరంగల్‌కు వరాల జల్లు

సీఎం రేవంత్‌రెడ్డి వరంగలపై వరాలజల్లు కురిపించారు. వరంగల్ నగరం చుట్టు ఔటర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల చుట్టు ఇండస్ట్రియల్ కారిడార్, చెత్త నుండి విద్యుదుత్పత్తి ప్లాంట్ ఏర్పాటు, మామునూరు విమానాశ్రయం, వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తానన్నారు. వరంగల్ అభివృద్ధి బాధ్యత నాదేనని హామినిచ్చారు. కడియం శ్రీహరి అనుభవంతో ఎస్సారెస్పీ మొదటి, రెండోదశ, దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామన్నారు. టెక్స్‌టైల్స్‌పార్క్‌ను అభివృద్ధి చేసి చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామన్నారు.

'కడియం' నిజాయితీని చూసే చేర్చుకున్నం..

కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీని సంప్రదించలేదని, నేనే స్వయంగా ఆయన్ను సంప్రదించానని, ఆయన లాంటి నిజాయితీపరుడుంటే ఆయన అనుభవా న్ని రంగరించి మంచి పాలన అందించవచ్చని కాంగ్రెస్‌లో చేర్చుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'కడియం' దగ్గర కోట్ల రూపాయలు లేవని, ఆయన నిజాయితీని చూసే ఆయన కుమార్తె కావ్యకు పార్టీ టికెట్ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే వరంగల్ ప్రజలు కొండా సురేఖను ఎమ్మెల్యేగా గెలిపించారని, మరో ఆదివాసీ ఆడబిడ్డ సీతక్కను ఎమ్మెల్యేగా చేశారని, ఇప్పుడు వారిద్దరూ మంత్రులుగా వున్నారన్నారు. అదేవిధంగా మరో ఆడబిడ్డ డాక్టర్ కడియం కావ్యను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపితే ప్రజల తరుపున తన గళాన్ని విప్పి ఈ సభలో ఆమే ఏం చేయనుందో వివరించిందని, వాటన్నింటినీ పరిష్కరిస్తుందన్నారు. విద్యావంతురాలు, రానున్న కాలంలో రాహుల్‌గాంధీ ప్రధానయ్యే అవకాశం వచ్చిందని, ఇక్కడ కావ్యను ఎంపిగా గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని కోరారు.

భూములను మింగే అనకొండ 'అరూరి'

బిజెపి అభ్యర్థిగా గతంలో బిఆర్ఎస్ నుండి వచ్చిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ వస్తున్నాడని, మొన్న ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తే వేషం మార్చుకొని వస్తున్నాడని, మళ్లీ ఆయన్ను గెలిపిస్తే అనకొండై మీ భూములను మింగుతడని సీఎం ఎద్దేవా చేశారు. ఏ వేషంలో వచ్చినా ఆయన్ను బండకేసి కొడుతరన్నారు. భూములు ఆక్రమించే అరూరి రమేష్ కావాలో, పేదలకు వైద్యం అందించే కడియం కావ్య కావాలో తేల్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఐదేండ్లలో హామిలను అమలు చేయకపోతే నిలబడం : మంత్రి శ్రీధర్‌బాబు

ఐదేండ్లలో మేమిచ్చిన హామిలను అమలు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో నిలబడమని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, సీఎంకు ఛాలెంజ్ విసురుతున్నారని, 2018లో బిఆర్ఎస్ గెలిస్తే 45 రోజుల వరకు అసెంబ్లీని సమావేశపరచలేదని గుర్తు చేశారు. మాకు ఐదేండ్ల వరకు సమయముందని, మూడు నెలలకే బిఆర్ఎస్ నేతలు ఛాలెంజ్‌లు చేస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే ఇక్కడ విద్యావంతురాలు కడియం కావ్య ఎంపిగా గెలవాలన్నారు. ప్రణాళికబద్ధంగా పనిచేయడానికి కావ్య ముందుకు వచ్చిందన్నారు.

బీఆర్ఎస్ నేతలు రౌడీలు : మంత్రి కొండా సురేఖ

బిఆర్ఎస్ నేతలు రౌడీలని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బిఆర్ఎస్‌కు చెందిన గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నరేందర్, అరూరి రమేష్‌లు చేసిన ఆగడాలపై నివేదిక తెప్పించుకొని చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. బిఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడకుండా కాంగ్రెస్ గెలుపుకు పార్టీ కార్యకర్తలందరూ సమిష్టిగా పోరాడారన్నారు. కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం ఇక్కడ కడియం కావ్యను గెలిపించాలని కోరారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇండస్ట్రియల్ కారిడార్, ఓఆర్ఆర్, టెక్స్‌టైల్స్ పార్క్, చిన్నతరహా పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించాలని కోరారు.

ఉపాధి హామికి మోదీ కోత : మంత్రి సీతక్క

యుపిఎ ప్రభుత్వం ఉపాధి హామి పథకం తీసుకువచ్చి వంద రోజుల పనిదినాలను పేదలకు కల్పిస్తే ప్రధాని మోదీ పనిదినాలను 40కి కుదించి పేదలకు పని లేకుండా చేశాడని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. ప్రజల సొమ్మును మోదీ సంపన్నులు అంబానీ, అదానీలకు దోచిపెడుతున్నాడన్నారు. కాంగ్రెస్ పేదల పక్షాన వుంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, 200యూనిట్ల విద్యుత్‌కు బిల్లు చెల్లించకుండా చేశామన్నారు. కడియం కావ్య విద్యావంతురాలని, కావ్యను భారీ మెజార్టీతో గెలిపించి త్యాగాల కుటుంబం నుండి వచ్చిన రాహుల్‌ను ప్రధాని చేయాలన్నారు.

వరంగల్ సమగ్రాభివృద్ధికే కాంగ్రెస్‌లో చేరా : కడియం

వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికే కాంగ్రెస్ పార్టీలో చేరానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. వరంగల్ ప్రజలు ఎవరూ కోరకున్న ఈ జిల్లాను గత ప్రభుత్వం ఆరు ముక్కలు చే సిందన్నారు. దీన్ని నేను వ్యతిరేకిస్తే నన్ను తిట్టారన్నారు. నగరాన్ని రెండు ముక్క లు చేశారన్నారు. వరంగల్ నగరం, హైద్రాబాద్ తరువాత అంతే వేగంగా అభి వృద్ధి చెందాల్సివున్నా అభివృద్ధి చెందలేదన్నారు. జిల్లా అభివృద్ధికి ఎన్ని ప్రణాళికలు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. సీఎం రేవంత్, సోనియా, రాహుల్‌పై నాకు నమ్మకం వుందని, వరంగల్‌పై సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి చేయాలని కోరారు. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, బిజెపిని ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని, కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపడుకుంటానన్నారు.

మోదీ రాజ్యాంగం ఎత్తేస్తానంటున్నాడు : డాక్టర్ కడియం కావ్య

ప్రధాని మోదీ భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ఎత్తేస్తానంటున్నాడని, అలాంటి బిజెపిని ఓడించి, రాజ్యాంగాన్ని రక్షించే కాంగ్రెస్‌ను గెలిపించాలని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య కోరారు. నన్ను ఎంపిగా గెలిపిస్తే మహిళాభివృద్ధితోపాటు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐటి నెలకొల్పడానికి కృషి చేస్తానన్నారు. నన్ను కాంగ్రెస్‌లో చేర్చుకొని పార్టీ టికెట్ ఇచ్చినందుకు సోనియా, రాహుల్, ఖర్గే, రేవంతన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

రేవంతన్నకు రుణపడి వున్నా : నాయిని రాజేందర్‌రెడ్డి

సీఎం రేవంతన్నకు జీవితాంతం రుణపడి వుంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లాను గత ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. వర్షం పడితే నగరం సముద్రమవుతుందన్నారు. మీ దృష్టికి తీసుకురాగానే నయీంనగర్ నాలాకు రూ.100 కోట్లు మంజూరు చేస్తే యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయన్నారు. ఆర్ఇసి-సిఎస్ఆర్ గార్డెన్ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.40కోట్లు మంజూరు చేశారని, భద్రకాళి మాడవీధుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టే చేసి గత ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వరంగల్‌ను రెండో రాజధానిగా తీర్చిదిద్దాలని, వరంగల్‌ను దత్తత తీసుకోవాలని కోరారు. వరంగల్ పశ్చిమలో నాకు వచ్చిన మెజార్టీకి రెండింతలు ఎక్కువ మెజార్టీ కడియం కావ్యకు వస్తుందన్నారు.

ఈ బహిరంగ సభలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, యశస్వినీరెడ్డి, కెఆర్.నాగరాజు, సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్, మహ్మద్ రియాజ్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు టి.శ్రీనివాసరావు, సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ రంగయ్య, హన్మకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, సింగారపు ఇందిర, ఝాన్సీరెడ్డి, ఇనుగాల వెంకట్రాంరెడ్డి, దొమ్మాటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆకాంక్షలు నెరవేరాలంటే బీఆర్ఎస్‌నే గెలిపించాలి

- కాంగ్రెస్‌తోనే పోటీ ... బలహీనమైన అభ్యర్థి 'అరూరి'
- కావ్య డమ్మీ అభ్యర్థి ..! విజయం బీఆర్ఎస్‌దే..
- 'నవతెలంగాణ'తో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో తెలంగాణ ఆకాంక్షలు నెరవేరాలంటే బిఆర్ఎస్‌నే గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ అన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు కాంగ్రెస్ పార్టీతోనే పోటీ వుంటుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అత్యంత బలహీనమైన అభ్యర్థి అని, లక్ష మెజార్టీతో గెలిచి వర్ధన్నపేటలో ఓడిపోయాడన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య డమ్మీ అభ్యర్థి అని స్పష్టం చేశారు. బుధవారం 'నవతెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలంగాణ ఆకాంక్షలు నెరవేరాలంటే ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని, గతంలో యూపీఏ, ఎన్‌డీఏ ప్రభుత్వాల వల్లనే మామునూరు ఏయిర్‌పోర్ట్ నేటికీ పునరుద్ధరించడం జరుగలేదన్నారు.

ఈ ఎన్ని కల్లో బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటుఅడిగే హక్కు లేదన్నారు. ఆ రెండు పార్టీలను ఎందుకు ఓడించాలి, బీఆర్ఎస్‌ను ఎందుకు గెలిపించాలన్నది ఆయన మాటల్లోనే చూద్దాం..

నవతెలంగాణ ప్రాంతీయ ప్రతినిధి : అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోయింది. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఇటువంటి పరిస్థితిలో బిఆర్ఎస్ ఎలా గెలుస్తుందనుకుంటున్నారు ?

డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ : తెలంగాణ ప్రజలు మాజీ సీఎం కేసీఆర్ వెంటే వున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోపాటు ఉద్యమ ఆకాంక్షలను ప్రతిబింబించేలా పదేళ్ల పాలనలో కేసీఆర్ చేయగలిగారు. ఆ నమ్మకం ప్రజల్లో నేటికీ వుంది. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే గెలుపు.

న.ప్రా.ప్ర : మీకు ఎవరితో పోటీ వుంటుందనుకుంటున్నారు ?

డాక్టర్ సుధీర్‌కుమార్ : కాంగ్రెస్ పార్టీతోనే మాకు పోటీ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేకపోయింది. మహాలక్ష్మీ పథకంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేకపోయారు. ప్రతి మహిళకు రూ. 2,500 ఆర్థిక సాయం అని ప్రకటించి నేటికీ అమలు చేయలేదు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా సమస్యలు పెరుగుతున్నాయి. సాగు నీరందించలేకపోతున్నారు. విద్యుత్ కోతలు పెరుగుతున్నాయి. ప్రజలకు ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ పాలన అర్థమవుతుంది.

న.ప్రా.ప్ర : ఇటీవలి వరకు బిఆర్ఎస్‌లో వున్న నేతలే ఈ ఎన్నికల్లో వివిధ పార్టీల నుండి అభ్యర్థులుగా రంగంలోకి దిగారు. దీనిపై మీ అభిప్రాయమేమిటీ ?

డాక్టర్ సుధీర్‌కుమార్ : ప్యాకేజీ మాట్లాడుకొని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన బిడ్డతో సహా కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య డమ్మీ అభ్యర్థి. తండ్రి చాటు బిడ్డ. స్థానికేతరురాలు. గుంటూరు జిల్లాలోని బాపట్లలో ఆస్తులున్నాయి. వాళ్లిద్దరికి కాంగ్రెస్ పార్టీలో ప్రాథమిక సభ్యత్వం కూడా లేదు. కడియం శ్రీహరికి నైతికత వుంటే కారు గుర్తుతో ఎమ్మెల్యేగా గెలిచినందునా వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి.

న.ప్రా.ప్ర : బీఆర్ఎస్ నేతలు బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌కు పలు నియోజకవర్గాల్లో మద్దతు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది ?

డాక్టర్ సుధీర్‌కుమార్ : బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ అత్యంత బలహీనమైన అభ్యర్థి అని, ఆయన బలమైన అభ్యర్థి ఎలా అవుతాడు.. ఆర్థికంగా వున్నందుకా.. లక్ష మెజార్టీతో గెలిచిన 'అరూరి' వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎలా ఓడిపోయాడు ? ఆయన డబ్బు 'అరూరి'ని ఎందుకు గెలిపించలేదు. కడియం శ్రీహరి, అరూరి రమేష్‌లిద్దరూ గురుశిష్యులు. వీరిద్దరూ పదురుకునే బిఆర్ఎస్ నుండి బయటకు పోయి వేర్వేరు పార్టీల నుండి పోటీ చేస్తున్నారు.

న.ప్రా.ప్ర : కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలంటున్నారు. ఎందుకు ?

డాక్టర్ సుధీర్‌కుమార్ : ఈ రెండు పార్టీలు తెలంగాణకు అన్యాయం చేశాయి. మామునూరులో ఏయిర్‌పోర్ట్‌ను 1930లోనే నిజాం నవాబు కట్టించాడు. ఆ రోజుల్లోనే మామునూరు ఏయిర్‌పోర్ట్ నుండి అజాంజాహి మిల్లు వస్త్రాలు, సిర్పూర్ కాగజ్‌నగర్ మిల్లు పేపర్ ఇక్కడి నుండి విదేశాలకు ఎగుమతయ్యేది. చైనాతో యుద్ధం సందర్భంలో ఈ విమానాశ్రయాన్ని రక్షణ బలగాలు వినియోగించుకున్నాయి. అలాంటి మామునూరు విమానాశ్రయాన్ని నేటికీ పునరుద్ధరించకపోవడానికి కాంగ్రెస్, బీజేపీ నాయకత్వంలోని యుపిఎ, ఎన్డీఏ ప్రభుత్వాలే కారణం. 2008లో జిఎంఆర్‌తో నాటి యుపిఎ ప్రభుత్వం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి 150 కిలోమీటర్ల లోపు మరో విమానాశ్రయం వుండొద్దని ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం 30 ఏళ్లపాటు అమలులో వుంటుంది. ఇదే క్రమంలో బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సైతం ఇదే ఒప్పందాన్ని 2060 వరకు కొనసాగించడానికి సంతకం చేసింది. వాస్తవంగా ఈ ఒప్పందానికి భిన్నంగా కేరళ రాష్ట్రంలోని కన్నూరు, కోజికోడ్‌లలో విమానాశ్రయాలున్నాయి. ఈ రెండు పట్టణాల మధ్య 99 కిలోమీటర్ల దూరం మాత్రమే వుంది. కేవలం తెలంగాణ రాష్ట్రంలోని విమానాశ్రయాల ఏర్పాటుకు, పునరుద్ధరణ పట్ల కేంద్రం వివక్ష ప్రదర్శిస్తుంది. అందుకే బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయొద్దు. ఆ రెండు పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదు. మామునూరు విమానాశ్రయం కొత్తది కాదని, ఇప్పటికే ఉన్న విమానాశ్రయాన్ని పునరుద్ధరించడానికి తక్కువ నిధులతో ప్రారంభించవచ్చన్నారు.

న.ప్రా.ప్ర : మంద క్రిష్ణ మాదిగ బీజేపీని గెలిపించాలంటున్నారు ?

డాక్టర్ సుధీర్‌కుమార్ : మాదిగలకు వ్యతిరేకంగా మాట్లాడొద్దని మంద క్రిష్ణ మాదిగకు సూచిస్తున్నా. బిజెపిపై ఆయన నిర్ణయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా.

న.ప్రా.ప్ర : మీరు ఎంపిగా ఎన్నికైతే ఏం చేస్తారు ?

డాక్టర్ సుధీర్‌కుమార్ : విభజన చట్టంలో ఇచ్చిన హామిలను అమలయ్యేలా కృషి చేస్తా. కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు కృషి చేస్తాను. విధ్వంసమైన పరిశ్రమల పునరుద్ధరణకు ప్రయత్నం చేస్తా. దేశాయంపేటలో తోలు పరిశ్రమల పునరుద్ధరణకు కృషి చేయడంతోపాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ అభివృద్ధిపై దృష్టి సారిస్తాను. మామునూరు విమానాశ్రయాన్ని సాధిస్తాను.

వరంగల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

- వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య



నవతెలంగాణ-వరంగల్

వరంగల్‌ను అన్నిరం గాల్లో అభివృద్ధి చేస్తా అని వరంగల్ పార్ల మెంట్ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో రాష్ట్ర దే వాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గం ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిసి వరంగల్ పార్లమెంట్ ఎన్నిక రిటర్నింగ్ అధికారి, వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్యకు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా మీడియ పాయింట్ వద్ద కడియం కావ్య మాట్లాడారు. మే 13 జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీగా గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆ శలను, ఆకాంక్షలను నెరవేరె విధంగా విద్య ఉపాధి రంగాల్లో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శివాని కళాశాలల విజయకేతనం

ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్




నవతెలంగాణ-హన్మకొండ

బుధవారం ప్రకటించిన తెలంగాణ ఇంటర్మీడియట్-2024 ఫలితాలలో హనుమకొండ జిల్లాలోని శివాని జూనియర్ కళాశాల కు చెందిన విద్యార్థులు విజయకేతనం ఎగర వేసినట్లు కళాశాల కరెస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి తెలిపారు. బుధవారం ఇంటర్ ఫలితాల విడుదల సందర్భంగా హనుమకొండ భీమారంలోని కళాశాలలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంటర్ ఫలితాల్లో శివాని విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేసారని ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగానికి చెందిన చీర్ల శైజ అనే విద్యార్థి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించడం కళాశాలకే గర్వకారణమన్నారు. ఈ విద్యార్థిని పదవతరగతి వరకు మోడల్‌స్కూల్లో చదివి ఆతర్వాత ఇంటర్మీడియట్ విద్య హనుమకొండలోని మా 'శివాని' జూనియర్ కళాశాలలో చదివి 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు సాధించిందని ఆనందం వ్యక్తం చేశారు. చీర్లా శైజ అనే విద్యార్థిని అధ్యాపకుల ప్రోత్సాహంతో కష్టపడి ఈ ప్రథమ ర్యాంకు సాధించడం జరి గిందని కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని తెలిపా రు. ఈ విద్యార్థిని తల్లి దండ్రులు మంచిర్యాల జి ల్లాలోని, చెన్నూరు మండ లంలో ఉన్న పొక్కూరుకు చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టి, వ్యవసాయ పని చేసుకుంటూ జీవనం సాధిస్తూ ఉంటారు. అయినప్పటికీ విద్యార్థిని చీర్లా సైజా కష్టపడి చదివి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించినందుకు చాలా సంతోషంగా ఉన్నదని నాకు ఈ ర్యాంకు రావడానికి కారణమైన అధ్యాపకులకు, మా శివాని కళాశాల యాజమాన్యం, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థిని, అధ్యాపక బృందాన్ని స్వా మి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేందర్ రెడ్డి, డైరెక్టర్లు రాజు, చంద్రమోహన్, రమేష్ హాజరయ్యారు.

కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. హనుమకొండ జిల్లా మడికొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు హాజరై మాట్లాడారు.బీ జేపీ ప్రభుత్వం రాముడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రతిదానికి చచ్చినా, బ తికినా జీఎస్టి పేరుతో ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దోచు కుంటున్నదన్నారు. మోడీ ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ కాలం గడుపుతున్నారన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ద్వారా ప్రజలకు మంచి ఆదరణ లభించిందన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూన్నారని అన్నారు.

గ్రావిటీ కాలేజీ విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ-నయీంనగర్

బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో గ్రావిటీ కాలేజీ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని కాలేజీ యాజమాన్యం తెలిపారు. ఎంపీసీ ఇంటర్ ఫస్టియర్ లో సౌమ్యశ్రీ, నందిని, కీర్తన, ఉష, స్ఫూర్తి 466 మార్కులతో కాలేజీ టాపర్‌గా నిలువగా నిహారిక, బ్రహ్మణి 465, సంధ్య అక్షయ 464, వర్షిని 463, మనీశ్వర్ 462, శ్రీయ 461, నవ్య శ్రీ ,నందిని అంజి 460 మార్కులు రాగా బైపీసీ ఫస్టియర్‌లో రాజేష్‌నాయక్ 436 మార్కులతో కాలేజీ టాపర్‌గా నిలువగా హసిక, హసిని 434, హంషిత్ రెడ్డి ,లక్ష్మి 433 శ్రావ్య 431 మార్కులు సాధించారని సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

'విజన్' విద్యార్థుల అత్యుత్తమ ప్రదర్శన



నవతెలంగాణ-నయీంనగర్

బుధవారం విడుదల చేసిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో విజన్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ నవనీత రావు కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు . మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో వైష్ణవి, ఆదిత్య శ్రీ రాజ్ 466 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలిచారని, శ్లోక 465, విశ్వతేజ 463, శ్రీతిక 462, అశ్విత461 మార్కులు సాధించారని, ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీల విభాగంలో సంజిత్ రావ్ 987, నికిత 984, విష్ణువర్ధన్ 983, బైపీసీ విభాగంలో సాత్విక 972 మార్కులు సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, సహకరించిన కాలేజీ యాజమాన్యానికి ప్రిన్సిపల్ నవనీత్ రావు, డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నారాయణ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-నయీంనగర్





బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని నారాయణ విద్యాసంస్థ, వడ్డేపల్లి కరస్పాండెంట్ వద్దిరాజు సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో వి.ప్రసన్న 466 మార్కులు సా ధించి టాపర్‌గా నిలిచారన్నారు. అఖిల, అఫ్రీద్, ప్రతిభ, యశ్వంత్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 464 మార్కులు సాధించారన్నారు. రమ్య 463, నక్షత 462, అర్చన 461 మార్కులు సాధించిన తెలిపారు. మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో ఎ.వర్ష 433 మార్కులు సాధించినట్లు తెలిపారు. సిఈసి విభాగంలో కే.స్నేహ 479 మార్కులు సాధించినట్లు చెప్పారు. ద్వితీయ సంవత్సరంలో ఓ.దీపిక 985 మార్కులు, జే.ఓంకార్ 984 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు మార్కులు సాధించడానికి ప్రత్యేక కృషి చేసినటువంటి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభా జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-నయీంనగర్

ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బుధవారం ప్రకటించిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభా జూనియర్ కాలేజ్ విద్యార్థులు తమదైన శైలిలో మార్కులు సాధించారని కళాశాల డైరెక్టర్ కేఎల్ఎన్ చార్య కళాశాలలో ఏర్పరచిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో అశ్విత్ కుమార్ 463 మార్పులతో కాలేజీ టాపర్‌గా నిలిచారని, సోనియా 462, బైపీసీలో ప్రియాంక 430, సీఈసీలో జ్యోతిరాయి 474, ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో మెర్సీ 989, బైపీసీ విభాగంలో పారిజాతం 985, సీఈసీ విభాగంలో స్రవంతి 956 మార్కులు సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్లు చార్య సత్యనారాయణ రెడ్డి తిరుపతి శ్రవణ్ రావులు అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు, మంచి ఉత్తీర్ణత శాతం సాధించడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి, సహకరించ తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎస్‌పిఆర్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నయీంనగర్

ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో తమ ఎస్‌పిఆర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కాలేజీ కరస్పాండెంట్ కుమార్ తెలిపారు. ఎంపీసీ ఫస్టియర్‌లో రాహుల్‌చారి, మౌనిక 466 మార్కులతో కాలేజీ టాపర్స్ గా నిలిచారని శరణ్య, అనికిత్ రెడ్డికి 465 మార్కులు రాగా, ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో రామ్‌చరణ్‌కు 989, బైపిసి సెకండియర్ లో నవ్యకు 980 వచ్చాయని సంతోషం వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఎన్నికల తర్వాత కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయం : రేవూరి




నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేటీఆర్ జైలుకు పోవడం ఖాయమని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ రేవూరు ప్రకాష్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా మడికొండ లో బుధవారం హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జనజాతర బహిరంగ సభను నిర్వహించారు. అనంతరం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎంతో కృషి చేస్తుందన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదుగ్యారెంటీలు అమలు చేశామని అన్నారు. 10ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి యువతకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. వివిధ రాష్ట్రాలలో స్టార్ క్యాంపెనియర్ గా పోతున్నందుకు కతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు ముక్కలుగా చేశారని అన్నారు. అప్పుడు ఉపముఖ్య మంత్రి గా ఉన్న అప్పుడు వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఆరు ముక్కలు చేయవద్దని చెప్పిన వినలేదన్నారు. తర్వాత కొన్ని పరిణామం వల్ల తనను పక్కకు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటి కైనా దీన్ని పూర్తి చేయవలసిందిగా సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నాననీ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ బిజెపి, బీఆర్ఎస్ చీకటి దొంగల్లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలలో దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తానని ప్రజలను మోసం చేశారనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని అన్నారు. సిపిఐ తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరూరి రమేష్ భూకబ్జాదారుడు అని అన్నారు. వర్ధన్నపేటలో ఆరూరి రమేష్ చెల్లని రూపాయి వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో చెల్లుతదా అని ఎద్దేవై చేశాడు. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ మాట్లాడుతూ కడియం కావ్య ఒక డాక్టర్ గా, స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ రెండవ పెద్ద నగరం వరంగల్ కు మామునూర్ ఎయిర్‌పోర్ట్‌ను తీసుకురావాలన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో మండలానికి ఒక ఫామ్ హౌస్‌లను ఆరురి రమేష్ ఏర్పాటు చేసుకు న్నారని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతాంగానికి చేసింది ఏమీలేదని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగ యువతను మోసం చేసిందన్నారు. రాముని పేరుతో రాజకీయం చేస్తు న్నారని అన్నారు. ఈ కార్యక్రమం ఈ బహిరంగ సభలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఏఐసీసీ రోహిత్ చౌదరి, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్ రామ్ నర్సింహారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'ఏకశిల' జూనియర్ కళాశాలల ప్రభంజనం

- విద్యార్థులను అభినందించిన చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి





నవతెలంగాణ-హనుమకొండ

బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో జూనియ ర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో మా కళాశాల విద్యార్థులు జై లక్షణ, స్నేహలు 467/470, ఐ.ప్రతీశ్వర్, జి.వీరేష్ 466 మార్కులు, సిహెచ్. మేఘన, ఎ.సాహిత్య 465 మార్కులు సాధించారని అలాగే బైపిసి విభాగంలో వి.సంజన 436, సాత్విక 436, పావని 435 మార్కులు సాధించారని అలాగే ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో డి.వర్షిత 988, త్రివర్ధిని 987 మార్కులు బైపిసి విభాగంలో సుమన శ్రీ 986, పద్మరేఖ 986 మార్కులతో రాష్ట్రస్థాయి మార్కులు సాధించి ఏకశిలా విద్యాసంస్థల ప్రతిష్ట పెంచారని తెలిపారు. ఇంతటి ఫలితాలను సాధించడాని కి కృషిచేసిన మాఅధ్యాపక బృందం, విద్యార్థుల నిరంతర శ్రమ పటిష్టమైన ప్రణాళిక సమిష్టి కృషి ఒత్తిడి లేని బోధన విధానం సహజ నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రేరణ తరగతులు నిర్వహించి నిరంతర యాజమాన్య పర్యవేక్షణలో ఇంటర్ ఫలితాలలోని అన్ని విభాగాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారని ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులను అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సమావేశంలో విద్యాసంస్థల డైరెక్టర్ ఎం.జిందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డితో సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'షైన్' రాష్ట్రస్థాయి ర్యాంకుల ప్రభంజనం



- విద్యార్థులను అభినందించిన చైర్మన్ మూగుల కుమార్

నవతెలంగాణ-హన్మకొండ

బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఎంపీసీ, బైపీసీ విభాగంలో షైన్ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ అన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాల సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని కళాశాల ప్రాంగణంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్లు పి.రాజేంద్రప్రసాద్, మూగుల రమ, షైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ శ్రీనివాస్, ఐఐటి కో-ఆర్డినేటర్ రమేష్‌యాదవులతో కలిసి చైర్మన్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి, రెండవ సంవత్సరం మాస్టర్ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి ఇంటర్మీడియట్ విద్యలో అత్యుత్తతమైన విజయాలు సాధించారని వారికి ఉత్తమశిక్షణ అందించిన మా విద్యాసంస్థల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

విద్యార్థులు సైతం చక్కటి ప్రణాళికతో అకాడమిక్ ప్రోగ్రాం, వారి అద్భుతమైన ప్రతిభ ఆధారంగా రాష్ట్రస్థాయిలో ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఆర్.సంజయ్ 468, ఎం.వరుణ్ సందేశ్ 467, వికాస్ 467 వీరితోపాటు ఏడుగురు విద్యార్థులకు 466 మార్కులు, 8 మంది విద్యార్థులకు 465 మార్కులు సాధించారన్నారు. బైపీసీ విభాగంలో మొదటి సంవత్సరంలో కె.సహస్ర 436, హిందూ 436, సాయినివేదిత 436, సాయి ప్రశాంతి 436 మార్కులతోపాటు ముగ్గురు విద్యార్థులకు 435 మార్కులు, మరో ముగ్గురు విద్యార్థులకు 434 మార్కులు వచ్చాయని ఇద్దరు విద్యార్థులకు 430 మార్కులు సాధించారని వివరించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో వి.సరయు 992, పి.వేద 987, మరో ముగ్గురు విద్యార్థులకు 986మార్కులు, బైపిసి విభాగంలో టీ.హిమప్రియ 991, పూజ 990 వీరందరితోపాటు రెండవ సంవత్సరం విభాగంలో 970 మార్కులకు పైగా 25 మంది విద్యార్థులు, బైపీసీ విభాగంలో 960కి పైగా 20మంది విద్యార్థులు, బైపిసిలో 460 కి పైగా మార్కులు 45 మందికి, మరో 15 మంది 435 పైగా మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో షైన్ విద్యాసంస్థల విజయకేతనం ఎగరవేసారని వారిని అభినందించారు. ఇంతటి విజయాన్ని సాధించిన షైన్ విద్యాసంస్థల యాజమాన్యానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో స్టేట్ టాప్ మార్కులతో రేజోనేన్స్ హవా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇంటర్మీడియట్ విద్యా మండలి తాజాగా విడుదల చేసిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాల్లో హనుమకొండ లోని రేజోనేన్స్ విద్యా సంస్థలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ కు చెందిన విద్యార్థులు బత్తుల వెంకట్ జశ్వంత్ (2438105805), తాటికొండ చందన (2438102955), ముంద్రు కారుణ్య(2438102871), వేనులపల్లి అన్వేష్ (2438102905) 470 కి గాను 468 మార్కులు సాధించి ఏకంగా స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. బైపీసీ గ్రూప్ కు చెందిన విద్యార్థులు దేవరకొండ త్రిలోచని (2438102173), నిదా ఫర్ హీన్ (2438102720) 440 గాను 437 మార్కులు సాధించారు. అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరంలో బైపీసీ గ్రూప్ కి చెందిన కొండపాక చంద్రహాసిని (2438204426) 1000 కి గాను 992 మార్కులు, ఎంపీసీ గ్రూప్ కి చెందిన విద్యార్థులు గుంటి సంజయని (2438201942) 1000కి గాను 989, ఎస్ కష్ణ చైతన్య (2438203198) 1000కి గాను 988 మార్కులు సాధించారు. రేజోనేన్స్ విద్యాసంస్థలు జెఈఈ, నీట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అత్యంత విలువైన ర్యాంకులతో పాటు రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యా ఫలితాల్లోనూ తమదే పైచేయి అని నిరూపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో రేజోనేన్స్ చైర్మన్ శ్రీ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు, స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఎంతో క్లిష్టమైన జాతీయస్థాయి జేఈఈ, నీట్ పోటీ పరీక్షల్లో చాలా గొప్ప ర్యాంకులు సాధిస్తూ, ఇంటర్ లోనూ రాష్ట్రస్థాయి టాప్ మార్కులను సాధిస్తున్నారని ఆనందం వ్యక్తపరిచారు. ఈసారి ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ తోపాటు 180 మంది 470 మార్కులకు గాను 460 పైన మార్కులు సాధించారని, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 1000 మార్కులకుగాను 992 మార్కులు, 139 మంది 950 పైన మార్కులు సాధించారని తెలిపారు.

ఇదే స్ఫూర్తితో రాబోయే జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో అత్యంత విలువైన ఆల్ ఇండియా టాప్ ర్యాంక్స్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సీఈవో లెక్కల రమ్య, అకాడమిక్ డీన్ బిఎస్ గోపాల్ రావు, డీన్ కె.సాంబశివుడు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఓరుగల్లు జన జాతర సభకు సీపీఎం నేతలు



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు మద్దతుగా బుధవారం మడికొండలో జరుగుతున్న ఓరుగల్లు జన జాతరసభకు సీపీఎం వరంగల్, హనుమకొండ జిల్లాకార్యదర్శులు సిహెచ్. రంగయ్య, బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టీ.ఉప్పలయ్య, సీఎం జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, మంద సంపత్, డి తిరుపతి సిపిఎం నాయకులు తరలివెళ్లారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

నవతెలంగాణ-హన్మకొండ

ఇంటర్ బోర్డు బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి గోపాల్ హనుమకొండ జిల్లా ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బాలురు 9648 మంది పరీక్షలకు హాజరుకాగా 5654 మంది విద్యార్థులు 55.49 శాతంతో ఉత్తీర్ణయ్యారు. అలాగే బాలికల విభాగంలో 8905 మంది పరీక్షకు హాజరు కాదా 6,224 మంది 69.89శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బాలుర విభాగంలో 8685 మంది పరీక్షకు హాజరు కాగా 559 మంది 68.04 శాతం తో విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే ద్వితీయ సంవత్సరం బాలికల విభాగంలో 8233 మంది విద్యార్థులు హాజరు కాగా 6480 విద్యార్థులలో 73.23 శాతం తో ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఒకేషనల్ విభాగంలో కూడా బాలికలే టాప్ లో నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఒకేషనల్ ఫలితాల్లో బాలురు 451 మంది హాజరు కాగా 231 మంది 51.22 శాతంతో ఉత్తీర్ణులయ్యారు. అలాగే బాలికల విభాగంలో 524మంది హాజరుకాగా 350 మంది విద్యార్థులు 66.98 శాతంతో ఉత్తీర్ణులయ్యారు. ఇక ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో బాలురు 387 మంది హాజరు కాగా 265 మంది విద్యార్థులు 66.75 శాతంతో ఉత్తీర్ణులు కాగా బాలికల విభాగంలో 497 మంది విద్యార్థులు హాజరు కాదా 378 మంది విద్యార్థులు 76.06 శాతంతో ఉత్తీర్ణులయ్యారు.

ఇంటర్‌లో మోషన్ కళాశాల విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ-నయీంనగర్

ఇంటర్ ఫలితాల్లో హన్మకొండలోని రాజస్థాన్ కోటా మోషన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి విజయ దుందుబి ఎగరవేయడం జరిగింది అని కాలేజీ చైర్మన్ వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. బుధవారం ఇంటర్ పరీక్ష ఫలితాల సందర్భంగా హనుమకొండ మోషన్ కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాలేయ చైర్మన్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాల్లో మా కాలేజీ విద్యార్థులు ఎంపీసీ లో అశ్విత, ప్రహర్శిత ధమాన్ 467 మార్కులతో కాలేజీ టాపర్స్‌గా, హసిక, వంశీప్రియా 466, సుకన్య 465, వర్షని, శ్రీనిహా , హేమంత్ కుమార్ 464, వర్షిణి, మనస్విని 463, శ్రీనిధి , రిషిత , శ్రీహర్షిత్ 462, ముత్తుజు నాయిని 460 మార్కులు రాగా బైపిసిలో మహాలీన్ ,రేణుక , షణ్ముఖశ్రీ 436 మార్కులతో కాలేజీ టాపర్‌గా సోఫియా 435, హాశ్విక, రిషిత 433, నిహిరిక 432 మార్కులు సాధించారని తెలిపారు.

ర్యాంకులు సాధించిన వి ద్యా ర్థులను, ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కళాశాల చైర్మన్ వద్దకొండ వేణుగోపాల్ గౌడ్, డైరెక్టర్ చిర్ర గణేష్ గౌడ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కా ర్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

'మెలుహా' విద్యార్థుల మార్కుల ప్రభంజనం







నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బుధవారం వెల్లడైనా ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన మెలుహ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపీసీ విభాగంలో పి.అంజలి 464/470, మార్కులు ఎస్. రమ్యశ్రీ 463/470 మార్కులు, కే.ప్రణయ్ 461/ 470 మార్కులు సాధించారు. 460 పైగా మార్కులను 5 మంది విద్యార్థులు సాధించారు. బైపీసీ విభాగంలో ఏ.అమూల్య 434/440 మార్కులు, ఉషా చాందిని 428/440 మార్కులు సాధించారు. అత్యధికత ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల కు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు కాలేజీ యాజమాన్యం ఏజీఎం శ్రీనివాస్, ప్రిన్సిపల్ సంధ్యా కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో అరుణోదయ ప్రభంజనం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా





హనుమ కొండ భీమారం కి చెందిన అరుణో దయ జూనియర్ కళాశాల ఫలితాల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి, విజయదుందుభి మోగించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకుగాను ఎ.వర్షిత 987, ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను జి. జస్వంత్ 468,జి. వెన్నెల 464 మార్కులు సాధించారు. 460 పైగా చాలామంది విద్యార్థులు మార్కులు సాధించారు. వారికి ప్రిన్సిపాల్ రుక్మాధర్ రెడ్డి,డైరెక్టర్లు కే. సురేందర్ రెడ్డి, బి.విజయ్ కుమార్,ఐ.రాజు పుష్పగుచ్ఛ మిచ్చి, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

- కండువాకప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



నియోజకవర్గపరిధిలోని చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో జిల్లా నాయకులు పోలేపల్లి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 50మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం కాంగ్రెస్ కండువా కప్పి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ నామాల రాజేశ్వరి మల్లేష్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, తాజా, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, శివరాత్రి రవి, ఊరటి సతీష్, పెనుకుల రాజు, అన్నం రాజు, నాసు రాజు, బోగి శంకర్ లింగం, కుక్కల లక్ష్మయ్య, ఊరడి రాజు, అలుగు రవి, నీలం రమేష్, పెండెం వెంకటేష్, ఊరడి రాజు, ఊరడి సాంబరాజు, పెండెం రాజ్‌కుమార్, ఊరడి సురేష్, ఆర్‌జి యూత్ గ్రూప్ సభ్యులు చొప్పరి హరీష్, నమోజు అశోక్, కెంగెర్ల అరుణ్, ఉద్దేమారి హరీష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ వ్యవసాయ మార్కెట్లో ఏర్పడిన ప్రతిష్టంభనను పరిశీలించేందుకు బుధవారం వచ్చిన రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహన్ (ఐపీఎస్)ను కాంగ్రెస్ నాయకులు పలువురు కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతప్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాయితాపురం మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి తదితరులు కమిషనర్‌ను కలిసి రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు.అవసరమైనచోట మరిన్ని కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించాలని అధికారులను ఆదేశిస్తున్నామని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు.

మినీ బ్యాంక్ మోసాలు...
రైతులు, చదువురాని వృద్ధులే టార్గెట్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



గ్రామీణప్రజలకు అందుబాటులో బ్యాంకుల సేవలు విస్తరించాలని సంకల్పంతో పాలకులు మారుమూల పల్లెప్రజలకు అందుబాటులో ఆర్థిక లావాదేవీలు జరగాలని విస్తరించిన మినీ బ్యాంక్‌ల మోసాలు మాత్రం భారీగానే వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల ఘటనలు చూస్తే మండలంలోని వావిలాల, విస్నూర్, చెన్నూరు ఒకటేమిటి అనేక గ్రామాల్లో చదువురాని వృద్ధులు, రైతులే లక్ష్యంగా మోసాలకు దిగుతున్నారని పదులసార్లు ఫిర్యాదులు వచ్చిన బ్యాంకు అధికారులు మాత్రం పట్టనట్లు వ్యహరించే తీరు విస్మయం కలిగించడమే కాక పలు అనుమానాలకు తావిస్తోంది. తాజాగా మండలంలోని దర్దేపల్లి గ్రామంలో కొనకటి వెంకన్న అనే రైతు అదే గ్రామానికి చెందిన మినీ బ్యాంకు నిర్వాహకుడు రాసాల మధు నిర్వహిస్తున్న మినీ బాంకు వద్దకు ఈ నెల 2న బ్యాంకు బ్యాలన్స్ చూడమని అడిగాడు.అందుకు మధుకు రైతు వెంకన్న తన ఆధార్ కార్డు, బ్యాంకు పాసు బుక్ ఇచ్చాడు. వేలిముద్ర వేయమన్న బ్యాంకు నిర్వాహకుడు 2000 వేల రూపాయలు ఉన్నాయని రైతుకు చెప్పాడు. సదరు రైతు రూ. 2000 డ్రా చేయమని చెప్పగా బ్యాంకు నిర్వాహకుడు రూ.2000 వేలు ఇచ్చి పంపించాడు. రైతు తన తండ్రికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు, తెలంగాణ ప్రభుత్వం 5 ఎకరాలలోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసిన సంగతి గుర్తించి మరో రోజు మినీ బ్యాంకు వద్దకు వెళ్లి బ్యాలన్స్ చెక్‌చేసుకోగా 600 రూపాయలు ఉన్నాయని చెప్పారు. దీంతో విస్తుపోయిన రైతు పాలకుర్తిలోని మెయిన్ బ్యాంకుకు వచ్చి వివరాలు అడుగగా నీ ఖాతాలో 20,000 వేల రూపాయలు మీరు ఈ నెల 2న తీసుకున్నట్లు మేనేజర్ చెప్పగా రైతు బిక్క మొఖంతో జరిగిన విషయాన్ని బ్యాంకు అధికారులకు తెలుపగా వారు మినీ బ్యాంకు నిర్వహకుడితో మాట్లాడి మిగతా18,000 వేల రూపాయలు ఇవ్వమని సూచించినట్లు రైతు వెంకన్న తెలిపారు. అయిన మినీ బ్యాంకు నిర్వాహకుడు డబ్బులు ఎంతకు ఇవ్వకపోవడంతో ఈ నెల 22న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైన మినీ బ్యాంకుల నిర్వాహకుల మోసాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

టీపీటీఎఫ్ సామాజిక ధృక్పథం అభినందనీయం : డీఈవో రాము

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



2024-టెట్ రాసే బీఈడి అభ్యర్థులు, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల కొరకు టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత శిక్షణ తరగతులు బుధవారం స్థానిక ఏకశిలా పబ్లిక్ స్కూల్లో ప్రారంభమయ్యాయి. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము ముఖ్యఅతిథిగా హాజరై తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించడం ఆ యూనియన్ సామాజిక సేవా ధృక్పథానికి నిదర్శనం అన్నారు. సంఘం ఉపాధ్యాయులు విద్యారంగ, సామాజిక సమస్యలపై పోరాడుతూనే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏపీటీఎఫ్ పూర్వాధ్యక్షులు నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీలను భర్తీ చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేసి అంతరాల లేని విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు.ఉచితశిక్షణ, నమూనా పరీక్షను అభ్యర్థులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రాజు, రాష్ట్ర కౌన్సిలర్ యాదగిరి గౌడ్, జిల్లా బాధ్యులు వజ్రయ్య, అంకుశావళి, కే.సునంద, సత్యనారాయణ రెడ్డి, భానోత్ వెంకన్న, రాజేందర్‌తో పాటు నాయకులు రాజారెడ్డి, నాగభూషణ్, లక్ష్మణ్, కనకయ్య, శోభన్ బాబు, రాజు, సత్తిరెడ్డి, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బహదూర్ సింగ్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

నవతెలంగాణ-లింగాలఘనపురం





వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో స్వయంగా పాల్గొని పోరాట అనంతర కాలంలో సీపీఎం నిర్వహించిన అనేక భూ పోరాటాలు రైతాంగ పోరాటాలలో కీలక భూమిక పోషించిన బహదూర్ సింగ్ మృతి సీపీఎం ప్రజా ఉద్యమాలకు, రైతాంగ పోరాటానికి తీరనిలోటని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ అన్నారు. మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత మాజీ ఎమ్మెల్యే రైతాంగ సాయుధ పోరాట నాయకుడు కామ్రేడ్ ఏసిరెడ్డి నరసింహారెడ్డి సహచరుడు బహదూర్ సింగ్ (94) అనారోగ్యంతో వారి స్వగృహంలో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంతాప కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బహదూర్ సింగ్ కళ్లెం చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేశారని, దున్నేవానికే భూమి దక్కాలని చుట్టు గ్రామాల్లో భూములు పంచిన గొప్ప నాయకుడని, నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా నిలిచాడని తెలిపారు. అలాగే వారి కుమారులను కూడా హైదరాబాదులో వారు పని చేస్తున్న వివిధ రంగాలలో సీఐటీయూ కార్మిక సంఘాలకు అనుబంధంగా ఉండే విధంగా చూశాడని తెలిపారు. జనగామ ప్రాంతంలో సీపీఎం ఉద్యమానికి అనేక విధాలుగా తోడ్పాటు అందించారని, వారి మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు సీపీఎం రాష్ట్ర, జిల్లా కమిటీల పక్షాన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, డివైఎఫ్ఐ నాయకులు సాంబరాజు, ప్రశాంత్, సీఐటీయూ జిల్లా నాయకులు గంగరబోయిన మల్లేష్, రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దదిగ సందీప్, సీపీఎం గ్రామ నాయకులు మబ్బు ఉప్పలయ్య, మబ్బు వెంకటేష్, ఎండి హతియ, మబ్బు ఎల్లయ్య పాల్గొన్నారు.

ఇప్పగూడెంలో పెద్దమ్మతల్లి దేవతా ప్రతిష్ఠ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ముదిరాజుల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ, ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా బుధవారం పురోహితులు బొర్రా హరికిషన్ శర్మ, పాండురంగ శాస్త్రి, విజయ సుబ్రమణ్య సిద్ధాంతి ఆధ్వర్యంలో గణపతి పూజ, దేవత ప్రతిష్ఠ, శిఖర జీవ ధ్వజ, ప్రతిష్ఠా, మహా అన్నదానం నిర్వహించి తల్లులకు పుట్ట బంగారం, బోనాలు సమర్పించారు. పెద్దమ్మతల్లి, ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్, సభ్యులతో కలిసి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు గొడుగు ఐలయ్య, మునిగెల రమేష్, అన్నెపు రాజు, చైర్మన్ పిట్టల శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి అన్నెపు యాకయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు అన్నెపు రమేష్, లింగనబోయిన వీరస్వామి, కార్యదర్శి పిట్టల నరేందర్, డైరెక్టర్లు తొడెంగల ఐలయ్య, రవి, వీరమల్లు, ఎల్లయ్య, శేఖర్, మల్లయ్య, కుమారస్వామి, మధు పాల్గొన్నారు.



అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేసి చూపిస్తా...

- భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్

నవతెలంగాణ-బచ్చన్నపేట



భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా... అవకాశం ఇవ్వండి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలం పోచన్నపేట, గోపాల్‌నగర్, కొడ్వటూర్, కేశిరెడ్డిపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, అధ్యక్షత వహించగా జహంగీర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రైతులు కార్మికులు పేదలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న నాకు ఈ భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో సుత్తి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా పార్లమెంటులో కొట్లాడి నిధులు తీసుకోవచ్చి అభివృద్ధి చేస్తానని వారు అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరు కూడా ప్రజా సమస్యల పైన అవగాహన ఉన్న వ్యక్తులు కాదన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం వల్ల బచ్చన్నపేట ప్రాంతానికి సాగునీరు నేటికీ అందక భూగర్భ జలాలు అడుగంటిపోయి వేలాది ఎకరాల పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. జనగామ ప్రాంతానికి పరిశ్రమలు లేక నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోయాయని, ఉపాధి కోసం పట్టణాలకు వెళ్లి కూలి పని చేసుకొని రాత్రి మళ్ళీ తిరిగి ఇంటికి వచ్చి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. సీపీఎంకు అవకాశం ఇస్తే జనగామ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయక రైతుల బ్రతుకులు అమ్మబోతే అరివి కొనబోతే కొరివి అన్న చందంగా ఉందన్నారు. వ్యవసాయ మార్కెట్లో మధ్య దళారీల దోపిడీని అరికట్టడంలో పేద ప్రజలకు ఇండ్ల స్థలాలను ఇప్పించడంలో వారికి పట్టాలి ఇప్పించడంలో కీలకపాత్ర పోషించింది సీపీఎం పార్టీ అన్నారు.

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో సీపీఎం పోరాటాల ఫలితంగా ఇళ్ల స్థలాలు భూములు సాధించి పెట్టారని నేడు వాటి ఫలితాలను ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. సీపీఎం నిజాయితీగా నికరంగా అవినీతికి తావు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజలతో మమేకమై ప్రజాసమస్యల పరిష్కారమే ఎజెండాగా తీసుకొని పోరాడుతుందన్నారు. ఎన్నికలలో భువనగిరి పార్లమెంటు సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను ఆశీర్వదించాలనికోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇవి అహల్య, సాంబరాజు, యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు విజేందర్, జోగు ప్రకాష్, నాయకులు బొట్ల శేఖర్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు యాటాల సోమన్న, మండల కమిటీ సభ్యులు మినలాపురం ఎల్లయ్య, రవీందర్ రెడ్డి, రామగల్ల అశోక్, అన్యబోయిన శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, బలరాములు, అన్న బోయిన రాజు, పర్వతం, నర్సింహులు, జనార్ధన్, సుధాకర్, ఇంజ ఎల్లయ్య, కం త్రి ఐలయ్య, మనోహర్, పందిళ్ళ కళ్యాణి, బాల్నే వెంకట మల్లయ్య, శోభ, పద్మ, లక్ష్మి, కుమార్, నర్సయ్య, స్వప్న, గీత పాల్గొన్నారు.

కమ్యునిస్టులను పార్లమెంట్‌కి పంపుదాం...

నర్మెట్ట : పేదలపక్షాన నిలబడి పోరాటం చేస్తున్న కమ్యునిస్టులను పార్లమెంట్‌కు పంపాలని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్మెట మండల కేంద్రాల్లో మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న సీపీఎం నాయకులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కారం చూపాకుండా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, మోడీ ప్రభుత్వం గతంలో నల్ల ధనం వెలికితీత ఏమైందని ప్రశ్నించారు. రైతు చట్టాలు, విద్యా చట్టాలు తీసుకొచ్చి ప్రజలను, రైతులను, విద్యార్థులను ఇరకాటంలో పెట్టారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో ప్రమాదకర పరిస్తితి తీసుకొచ్చిందని, మోడీ కేవలం కార్పొరేట్ వ్యవస్థకే కొమ్ము కాస్తుందని అన్నారు. బీజేపీ తగిన బుద్ధి చెప్పాలంటే సీపీఎం పార్టీని గెలిపించాలని కోరారు. నర్మెట్ట మండలంలో సాగునీరు, డిగ్రీ కళాశాల, ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి మాట్లాడుతూ ఉపాధి కూలీలు, కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తున్న సీపీఎం పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాద్, ఎంవీ రమణ, జిల్లా నాయకులు అహల్య, వెంకటేష్, విజేందర్, ధర్మభిక్షం, ప్రజ్ఞపురం నర్సిహుంహిలు, మండల నాయకులు గట్టయ్య పాల్గొన్నారు.

తడిసిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

- మద్దతు ధరకు విక్రయించుకోవాలి
- కోతలు విధిస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందరాదని, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే మద్దతు ధరకు విక్రయించుకోవాలని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహన్ అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌లతో కలిసి ఆయన డీపీసీ అధికారులు, డీపీఎంలు,ఏపీఎంలు, సీఈఓలు, రైస్ మిల్లర్లలతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందరాదని, తడిసిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రా రైస్ మిల్లులు 42, బాయిల్డ్ రైస్ మిల్లులు 18తో మొత్తంగా 60 రైస్ మిల్లులు ఉన్నాయన్నారు.సీఎంఆర్ లక్ష్యాలను వేగవంతం చేయాలని, ధాన్యంపై ఎవరూ కూడా కోతలు పెట్టకూడదని మిల్లర్లను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో ఐకేపీ ద్వారా 109, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 86 మొత్తంగా 195 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 6,049 రైతుల వద్ద 33,696 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 2,029 మంది రైతులకు 24.22 కోట్ల నగదును వారి ఖాతాలలో జమ చేశామని తెలిపారు. అలాగే 4,395 టార్పాలిన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ జనరల్ మేనేజర్ ఈ. భాస్కర్ రావు, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ప్రసాద్, మార్కెటింగ్ శాఖ అధికారి నరేంద్ర, వ్యవసాయ శాఖఅధికారి వినోద్ కుమార్, సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, డీఆర్డీఓ మొగులప్ప, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : ధ్యానం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, రైతులు తొందరపడి ధ్యానంను వ్యాపారులకు అమ్ముకుని మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ కోరారు. బుధవారం లింగాలఘనపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధ్యానం తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు ప్రాంతాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వహకులు ఆదేశించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధ్యానం తేమ శాతం పరిశీలించారు. నిర్వహకులు తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు శాలువాతో సన్మానించి కమిషనర్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్, డిఆర్డీఓ మొగులప్ప, డిఎం సివిల్ సైప్లై ప్రసాద్, డిఎస్ఓ రోజారాణి, డిఎఓ వినోద్ కుమార్, తహశీల్దార్ వినయలత, ఐకెపి ఎపిఎం శంకరయ్య, సిసి శ్రీకాంత్ రెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని నమిలిగొండలో మైనారిటీ గురుకుల ఆశ్రమ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ ద్వితీయ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నల్లంటి మాధవి లత తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఏ.వైష్ణవి 973 ప్రథమ స్థానం, డి.రమ్య 948 ద్వితీయ స్థానం, పి.ఉషశ్రీ మూడో స్థానంలో, బైపీసీలో ఎండి అముతుల్ నూర్ 947 మార్కులతో ప్రథమ స్థానం, ఎన్.సుశ్రిత 938 మార్కులతో రెండవ స్థానం, 924 మార్కులతో అస్మ మూడో స్థానం,ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో 470 మార్కులకు గాను 461, ఎం.శ్రావణి ప్రథమ స్థానం, 457 మార్కులతో అమీషా ద్వితీయ స్థానం, బైపీసీ 440 మార్కులకు గాను 431 మార్కులతో ఎల్.అఖిల ప్రథమ స్థానం, 427 మార్కులతో ఎండి సమ్రీన్ రెండవ స్థానం, సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్, అధ్యాపక బృందం అభినందించారు.

మోడల్ విద్యార్థుల ప్రతిభ...

ఇంటర్ ఫలితాల్లో మండలంలోని నమిలిగొండ ఆదర్శ మాడల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరంలో 51.60శాతం విద్యార్థులు, రెండో సంవత్సరంలో61.30శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో కె.ప్రశాంత్ 371, బైపీసీలో కె.రవళి 426, సీఈసీలో ఏ.హరిబాబు 429మార్కులు, సెకండియర్ బైపీసీలో కె.హర్షణ 979, సీఈసీలో ఐ.హరిణి 952, ఎం.సాయిచరణ్ 958 మార్కులు సాధించినట్లు తెలిపారు.

'కస్తూర్బా' విద్యార్థుల ప్రభంజనం...

కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఫస్టియర్ సీఈసీ టాపర్ జే.షాలిని 467, ఎంపిహెచ్ డబ్ల్యు టాపర్స్ ఎన్.సాయిశ్రీ, ఈ.అక్షయ, జి.అంజలి 469, సెకండ్ ఇయర్ సీఈసీలో టాపర్ ఏ.ఐశ్వర్య 721, ఎంపిహెచ్ డబ్ల్యు టాపర్ జి.గీతిక 973 మార్కులు సాధించినట్లు ఇంచార్జీ స్పెషలాఫీసర్ పి.శ్రీదేవి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

సత్తా చాటిన జీఆర్ఎం ప్రభుత్వ కళాశాల...

మండలంలోని గోలి రామలింగయ్య స్మారక జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి పేర్కొన్నారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో బి.రాజు 410, జి.మహేందర్ 362, ఒకేషనల్ మిర్జా ఫిర్దోజ్ 484, బి.థామస్ ఏ అండ్ టి 461, సెకండ్ ఇయర్ సీఈసీ చందన 884, ఎంపీసీ బి.యాకేశ్ 883, ఒకేషనల్ కోర్సులో ఈ. ఆకాంక్ష 910, అంజలి ఎంపీహెచ్ డబ్ల్యూ 895 మార్కులు సాధించి సత్తాచాటారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

కేజీబీవీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ...

పాలకుర్తి రూరల్ : తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల ఇంటర్మీడియట్ ఫలితాల్లో పాలకుర్తి కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ బాలికల కలశాలలోని విద్యార్థులలో ప్రథమ సంవత్సరంలో 96 శాతం, ద్వితీయ సంవత్సరంలో 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో కే.స్పందన.. 936/1000 బైపీసీ, ఎల్.మౌనిక 911/1000 బైపీసీ, ఎం.సౌగాంధిక 946/1000 ఎంపీసీ, ప్రథమ సంవత్సరంలో పి.లక్ష్మి ప్రసన్న 408/440 బైపీసీ, ఈ.శృతి 403/ 440 బైపీసీ, ఆర్.అంజలి 458/470ఎంపీసీ, కళాశాలలోని ఉపాధ్యాయ బృందం కృషి వల్లే అత్యధిక మార్కులు సాధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బి. నవీన తెలిపారు.

సోషల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థుల జయకేతనం...



తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో పి.జ్ఞానేశ్వరి 466/470 ఎంపీసీ, పి.శృతి 431/440 బైపీసీ, ద్వితీయ సంవత్సరంలో ఎస్.కార్తీక అశ్విత 967/1000 బైపీసీ, కే.అక్షిత 964/1000 ఎంపీసీ అత్యుత్తమ మార్కులు సాధించారు. కార్పొరేట్ కళాశాలాలకు దీటుగా గురుకుల పాఠశాల విద్యార్థులు ఫలితాలు సాధిస్తున్నట్లు ఆమె చెప్పారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ప్రణాళిక బద్ధమైన బోధన అందించడంతో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. అత్యుత్తమ ఫలితాలకు దోహదపడిన ఉపాధ్యాయ బృందం, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆమె అభినందనలు తెలిపారు.

నా రెండు కళ్ళు రెండు నియోజవర్గాలు

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలగణపురం



బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అండగా నిలుస్తుందని జనగామ,స్టేషన్‌ఘన్పూర్ రెండు నియోజకవర్గాలు నా రెండు కళ్ళని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో లింగాలఘనపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల నుండి కార్యకర్తలు ఆరోగ్యపరంగా ఏ సమస్య వచ్చినా ఆధార్ కార్డు తీసుకొని వస్తే ఆసుపత్రిలో ఉచిత వైద్యం చేయిస్తానని హామీ ఇచ్చారు. కడియం శ్రీహరి పెద్ద 420 నమ్మకద్రోహిఅని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లో అన్ని పదవులు అనుభవించి బిడ్డకు వరంగల్ పార్లమెంటు ఎంపీ టికెట్ ఇచ్చినప్పటికీ పార్టీని నమ్మించి గొంతు కోసే రకమని ఎన్నికల్లో కడియం శ్రీహరికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ దళితుల ఎదుగుదలని ఓరువని కడియం శ్రీహరి నియంత అని దళిత ద్రోహి అని మండిపడ్డారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో కడియం శ్రీహరి లాంటి నమ్మకద్రోహ ఎమ్మెల్యే వల్ల కార్యకర్తలు తీవ్ర అయోమయానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ ఉన్నంత వరకు తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి ధోకా లేదని పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ అభ్యర్థులకు అధిక మెజార్టీ ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు చెట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, కొమరవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, జిల్లా నాయకురాలు భాగ్యలక్ష్మి, సింధుజ రెడ్డి దీపక్ రెడ్డి, చౌదర్పల్లి శేఖర్, మండల వైస్ ఎంపీపీ కిరణ్ కుమార్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీహరి, మండల నాయకులు విజయ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలి

- డీఎస్ చౌహన్‌కు తెలంగాణ రైతు సంఘం వినతి

నవతెలంగాణ-జనగామ



జనగామ వ్యవసాయ మార్కెట్‌తోపాటు జిల్లా వ్యాప్తంగా 195 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్‌కి తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాలి ఖర్చులు, సుతిల్ దారం ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు. గత 15 రోజుల నుండి జనగామ వ్యవసాయ మార్కెట్‌కు తాళం వేసి రైతుల ధాన్యం కొనుగోలు చేయని కారణంగా రైస్ మిల్లు యజమానులు నేరుగా రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కాబట్టి తక్షణమే రైస్ మిల్లుల యజమానులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లేదా వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 195 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పత్రాలు రైతులకు అందజేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనీస అవసరాలు పరదాలు, మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని కోరారు. ఈవిషయంపైకమిషనర్ స్పందించి తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారన్నారు. ఇప్పటినుండి భవిష్యత్తులో ఏనాడు మార్కెట్ గేటుకు తాళం వేయకుండా చర్యలు తీసుకుంటామని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస అవసరాలు ఏర్పాటు చేసే విధంగా కలెక్టర్ చర్యలుచేపట్టాలని ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆది సాయన్న, సహాయ కార్యదర్శి రామావత్ మీనాయక్, సొప్పరి సోమయ్య, మంగ బీరయ్య రైతులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఏబీవిజేసీ విజయ భేరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఇంటర్ ఫలితాల్లో జనగామ జిల్లా కేంద్రంలో ఏబీవిజేసీ విజయ భేరి చాటింది. బుధవారం వెలువడిన ఫలితాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సుమయ్య సమ్రీన్ 468 మార్కులతో స్టేట్‌ఫస్ట్ ర్యాంకు, జోయ అంజుమ్ 467 స్టేట్ సెకండ్ ర్యాంకు,మూల శరణ్య, ఇట్టబోయిన అనుష 466 మార్కులతో స్టేట్ థర్డ్ ర్యాంకు, చిన్నం అర్చన, గాదరి వైష్ణవి 464, బైపీసీ విభాగంలో సకినాల సంజన, బోయిని అశ్విని 436 మార్కులు సాధించగా, సానియా ఫిర్దౌజ్ 435, ఒకేషనల్ కోర్సులో ఇండ్ల మహేందర్ 490, ఎంఎల్టీలో గాజుల బద్రినాథ్ 471, ఎంపిహెచ్ డబ్ల్యూలో గుబ్బ పూజిత 444, ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో నీల చందన 985, బైపీసీలో చెన్నోజు దేవిశ్రీ 986 రాష్ట్ర స్థాయి మార్కులు సాధించగా, ఒకేషనల్ కోర్సులో దాసరి శ్రావణి 969 సాధించినట్లు ప్రిన్సిపాల్ కనకరాజు, డైరెక్టర్ సంజీవరెడ్డి, కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు అభినందించారు.



విజయన్‌కు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ-గార్ల



కేరళ సీఎం పినరయి విజయన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ రాష్ట్ర సియుం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కేరళలోని వయనాడ్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేరళ సీఎం పినరాయి విజయన్ పై రేవంత్ రెడ్డి స్థాయిని మరిచి నిరాధారమైన ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి తగదని ఎలాంటి అవినీతి లేకుండా ఆదర్శ పాలన అందిస్తున్న కేరళ సీఎం విజయన్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వామపక్ష వాదులు, అభ్యుదయ వాదులు, మేధావులు ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఇండియా కూటమిలో ప్రధాన పార్టీగా ఉన్న సీపీఎం నేతపై రేవంత్ రెడ్డి అక్కసును వెల్లగక్కడం చూస్తే పరోక్షంగా బీజేపీ పార్టీ ఏజెంట్‌గా పని చేస్తున్నట్లు అనుమానం వస్తుందని వెంటనే రేవంత్ రెడ్డి పినరాయి విజయన్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

బలరాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. బుధవారం మండలంలోని వినోబానగర్ గ్రామపంచాయతీ, ఉప్పలపాడు ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపించడం ద్వారా దేశంలో, రాష్ట్రంలో ఉన్న 30 లక్షల నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు.



200 రోజులు పని కల్పించాలి

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ

నవతెలంగాణ-గార్ల

ఈజీఎస్ కూలీలకు 200 రోజుల పాటు పని దినాలు కల్పించి, ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు. అన్నారు. మండలంలోని బైరబీస్ గుట్ట వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను బుధవారం ఏఐకేఎంఎస్ బృందం కలిసి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ సత్యనారాయణ మాట్లాడుతూ గార్ల సమీపంలో అప్ప సముద్రం, గండి, రాయన చెరువులు, కాలువ పనులు పుష్కలంగా ఉన్నప్పటికి మండల కేంద్రానికి ఏడు కిలోమీటర్ల దూరం అద్దె వాహనాలలో వెళ్లి అక్కడనుండి నాలుగు కిలోమీటర్లు కాలినడకన పని ప్రదేశమైన గుట్ట మీదికి వెళ్లి పనులు చేయాలని అధికారులు ఒత్తిడి చేయడం దారుణం అని అన్నారు. దగ్గరలో పనులు కల్పించాలని, వారానికి ఒకసారి పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొలతలతో ప్రమేయం లేకుండా 750 రూపాయలు కూలీ ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, రెండు పూటలా ఫోటోలు తీసే నిబంధనలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లించాలని అన్నారు. మానుకోట ఎంపీగా పోటీ చేస్తున్న మురళీకృష్ణను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఇర్రి రవి, శంకర్, శ్రీను, వెంకన్న, బాలు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తొర్రూరు

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల, పట్టణాధ్యక్షులు సుంచు సంతోష్,సోమరాజశేఖర్ ఆధ్వర్యంలో తొర్రూరు మండలంతో పాటు పట్టణం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. బహిరంగ సభకు తరలి వెళ్తున్న బస్సులను తొర్రూరుకు చెందిన ప్రముఖ రియాల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.అశోక్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దొంగరి రేవతి, భూసాని రాము, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌యాదవ్, పట్టణాధ్యక్షులు మహేష్ యాదవ్, నాయకులు మొగుళ్ల అశోక్ గౌడ్, నడిగడ్డ శ్రీనివాస్, దొంగరి శంకర్, ముద్దసాని సురేష్, వెంకటాచారి, ధీకొండ మధు, కల్లూరి కుశాల్, బిజ్జాల అనిల్, మనోహర్, వెంకన్న యాదవ్, వినోద్ కుమార్, రామ్మోహన్ రెడ్డి, మంగళపల్లి స్వామి, నాగరబోయిన మహేష్, పుట్ట వెంకన్న, అభిరామ్, రమేష్, ప్రవీణ్ రెడ్డి, అనిత, యశోద తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా అమ్మినా... తయారు చేసినా... కఠిన చర్యలు

- వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు

నవతెలంగాణ-తొర్రూరు



గుడుంబా తయారు చేసినా... అమ్మినా... కఠిన చర్యలు ఉంటాయని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ప్రొహిబిషన్ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ జి. అంజాన్ రావు హెచ్చరించారు. బుధవారం తొరూరు ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో మీడియా సమావేశంలో అంజన్‌రావు మాట్లాడుతూ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ పరిధిలోని దుబ్బతండా, తానియాతండా, తులసియాతండా, ఎస్‌వికేతండా, వీరారం,గుండెపూడి, జరుకులతండా, ఆవుల తండా,ధరావత్‌తండా,జండాలతండా, బత్తులతండా, ఆగపేట, మేకియా తండ, రేఖతండా, తూర్పుతండా, పడమటి గూడెం గ్రామాలలో విస్తృత దాడులు జరిపి 24 కేసులలో 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వీరి నుండి 140 లీటర్ల నాటు సారా 500 కేజీల నల్ల బెల్లం స్వాధీనం చేసుకొని 10వేల200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటినుండి 150 కేసులు నమోదు కాగా 124 మందిని అదుపులోకి తీసుకున్నట్లు, 59 కోట్ల 30లక్షల విలువ చేసే 563 లీటర్ల మద్యం, 1150 లీటర్ల నాటుసారా, 2280 కేజీల బెల్లం, 210 కేజీల పట్టిక, 17 వాహనాలను స్వాధీనం చేసుకుని 240 మందిని బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ నాగేశ్వరరావు, డిపిఈవో కిరణ్, ఏఈఎస్ ప్రవీణ్, శ్రీనివాస్,ఈదాడుల్లో తొర్రూరు, పాలకుర్తి, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, హనుమకొండ, వరంగల్ అర్బన్, మహబూబాబాద్, గూడూరు, ఓటిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ రోజు వారి కూలీ 600 రూపాయలు చెల్లించాలి

నవతెలంగాణ-గార్ల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కూలీ పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజు వేతనంగా 600 రూపాయలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలోని ఊరకుంట చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎర్రటి ఎండలో పనులు చేస్తున్న కూలీలకు కొలతలు పెట్టి అధికారులు పనులు చేయించడం తగదని అన్నారు. వేసవికాలంలో సమ్మర్ అలవెన్స్‌తో పాటు, పని ప్రదేశాలలో మంచినీరు, టెంట్, మెడికల్ కిట్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను తక్షణమే చెల్లించాలని, వారం వారం కూలీలకు పే స్లీప్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిహెచ్.ఎల్లయ్య, మేట్లు జి.సీతారాం, పెంటయ్య, కూలీలు వెంకటరెడ్డి, సరోజన, పద్మ వసంత, రాంబాయి, జ్యోతి, బుచ్చమ్మ, నరేష్, అనంత లక్ష్మీ తదితరులు ఉన్నారు.



బలరాం నాయక్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు

- సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు.బుధవారం మహబూబాబాద్ పార్లమెంటు లోక్‌సభ ఎన్నికల్లోభాగంగా మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ గెలిపించాలని అన్నారు. సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సాదుల శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో బిజెపి నయా నియంతృత్వ పోకడగలకు బుద్ధి చెప్పి ప్రజాస్వామ్య రక్షణ కోసం ఇండియా కూటమిలో భాగంగా బలరాం నాయక్‌ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతోని గెలిపించాల్సిందిగా ప్రజల్ని కోరుతూ ప్రచారానికి సిద్ధం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ తమ గెలుపు కోసం మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. తన గెలుపే లక్ష్యంగా సీపీఎం నాయకులు కార్యకర్తలు కృషి చేసి అత్యధిక ఓట్లు వేసి మెజారిటీ ఇచ్చి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈప్రాంత అభివృద్ధి కోసం గతంలో చేసిన కృషి కంటే రెట్టింపు స్థాయిలో మీ కోసం ప్రజల కోసం పనిచేస్తానని మద్దతును కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సూర్నపు సోమయ్య, అల్వాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్, మండా రాజన్న, బానోత్ సీతారాం నాయక్, కుర్ర మహేష్, సమ్మెట రాజమౌళి, దుడ్డేల రామ్మూర్తి, అల్లి శ్రీనివాస్ రెడ్డి, రావుల రాజు, చాగంటి భాగ్యమ్మ, యమగాని వెంకన్న, బానోతు ప్రకాష్, మచ్చ వెంకన్న పాల్గొన్నారు.

వైభవంగా మాకుల వేంకటేశ్వర్లు కల్యాణం

- హాజరైన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ దంపతులు

నవతెలంగాణ-మరిపెడ



అంగరంగ వైభవోపేతంగా శ్రీ మాకుళ్ళ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ మాకుల వేంకటేశ్వర స్వామివారి దేవాస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి భక్తజన సమూహం,మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ శ్రీదేవి, భూదేవి, గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవం కమనీయంగా.. రమణీయంగా సాగింది. ఈ వేడుకకు మాజీ ఎంపి రామసహాయం.సురేందర్‌రెడ్డి, జయమాల దంపతుల తరుపున స్వామి వారికి పట్టువస్త్రాలను మాజీ ఉప సర్పంచ్ గంట్ల రంగారెడ్డి సమర్పించారు. యాజ్ఞిక స్వామి రాఘవాచార్యులు, వేదపండితుల ఆధ్వర్యంలో రాత్రి కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కల్యాణ వేడుకకు ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్, డాక్టర్ ప్రమీల దంపతులు, మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు సింధూర,డాక్టర్ రవి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లాఎండోమెంట్ ఇన్స్పెక్టర్ కవిత,వ్యవస్థాపకచైర్మన్ ఎన్సిహెచ్. రామానుజాచార్యులు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కలకోట వేణుగోపాల్, ధర్మకర్త గంట్ల రంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్. తాజుద్దీన్, మాజీ సర్పంచ్ పానుగోతురాంలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, పెద్దబోయినబలమల్లు, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి అప్సర్, అజ్మీర శ్రీను, అమృనాయక్, గుండగాని వేణు, ముత్య రాకేష్, కుడితి నర్సింహారెడ్డి, వాంకుడోతు రవి,అక్కినపల్లి వెంకటసాయి, ఇస్లావత్ సుధాకర్, భావ్సింగ్, రవి, హతిరాం, చిన్నా, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

వెంకన్న గౌడ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన సమ్మట వెంకన్న గౌడ (చైతన్య మెస్) తల్లి సమ్మెట పూలమ్మ గుండెపోటుతో ఇటీవల మృతి చెందారు. కేజీకేఎస్ జిల్లా బాధ్యుల ద్వారా విషయం తెలుకున్న రాష్ట్ర అధ్యక్షులు యంవి రమణ, మహబూబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు యామగాని వెంకన్న గౌడ్‌తో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ సొసైటీ అధ్యక్షులు నరేటి సత్తయ్య, కొమురయ్య గౌడ్, గొర్రె వెంకన్న, మొలుగాని సుధాకర్, తీగల శ్రీను, వల్లాల రాజేందర్, వంగ సురేందర్, వంశీ, వల్లాల శ్రావణ్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వచనాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని తాళ్లపూసపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సాయి ప్రకాష్ సోదరీ వివాహానికి ఎంకె కన్వెన్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ప్రవలిక-శివలను మహబూబాబాద్ ఎమ్మెల్యేడాక్టర్ భూక్యా మురళి నాయక్ ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం స్టేషన్ టౌన్ అధ్యక్షులు రావుల మురళి, రమేష్, స్వామి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం శక్తితో ఎదగాలి : మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మరిపెడ

యువత స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆకాంక్షించారు. మండలంలోని రాంపురం గ్రామంలో బంధు వీరన్న వెంకట లక్ష్మి దంపతులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న టెంట్ హౌస్ దుకాణాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ కొమ్ము నరేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బంధు పరశురాములు, నాయకులు కొమ్ము చంద్రశేఖర్, రాంపల్లి నాగన్న, మాడుగుల సోమయ్య, దూడపాక వెంకన్న, దిగ్గర్ల సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, చింత వెంకన్న, బి.వెంకన్న, ఎస్.మల్లయ్య, కొమ్ము ఐలయ్య, బి.జానీ, పాల్వాయి ఇద్దయ్య తదితరులు ఉన్నారు.

బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

నవతెలంగాణ-గార్ల



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబానికి, ప్రమాదంలో గాయపడిన బాధితులకు ఎల్లప్పుడూఅండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి, గాయపడిన కుటుంబాలకు చేయూత ఫౌండేషన్ అధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కనకయ్య చేతుల మీదుగా ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ పేదలకు, ప్రమాద బాధితులకు బాసటగా నిలుస్తూ చేయూత ఫౌండేషన్ సేవలు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు,నాయకులు బి.నాగేశ్వరావు,చేయూత ఫౌండేషన్ చైర్మన్ భూక్య రమేష్, మాలోత్ సురేష్, రాజా, నాగేశ్వరావు, శ్రీను, యాంటోని, చిన్న, ఉమా, మల్లికాంబ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ - ఒకరికి తీవ్ర గాయాలు



పెద్దవంగర : రెండు బైక్‌లు అదుపు తప్పి ఒకదానికొకటి ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లాలోని పెద్ద వంగర పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఎడవెల్లి అశోక్ రెడ్డి తన ద్విచక్ర వాహనంపై తొర్రూరు వైపు వెళ్తుండగా, సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం గ్రామానికి చెందిన బారాజు వెంకన్న తన కొడుకుతో కలిసి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నాడు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో రెండు బైకులు అదుపు తప్పి ఒకదానికొకటి ఢీకొన్నాయి. అశోక్ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా, వెంకన్నకు స్వల్ప గాయలు కావడంతో కుటుంబ సభ్యులు తొర్రూరులోని ఓప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

స్వయం ఉపాధి పై దృష్టి సారించాలి

నవతెలంగాణ-పెద్దవంగర



స్వయం ఉపాధిపై యువత దృష్టి సారించాలని పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శ్రీ రాజేశ్వర మెడికల్ జనరల్ స్టోర్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిలుక సంజీవరావు, గద్దల ఉప్పలయ్య, ఈ దురు శ్రీనివాస్, సుంకరి ప్రశాంత్, ధర్మారపు వెంకన్న, గద్దల వెంకన్న, చిలుక సతీష్, శంబయ్య, ప్రొప్రైటర్ పులుగుజ్జ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

బాడీ ఫ్రీజర్ అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

లైన్ చల్లా శ్రీనివాస్ రెడ్డి పాస్ట్ జోనల్ చైర్మన్ లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట వారు బాడీ డి ఫ్రీజర్ పడమటికేశ్వాపూర్ గ్రామానికి అందజేశారు. ఇట్టి ఫ్రీజర్ ఇటువైపు ఉన్న గ్రామాలు పడమటి కేశ్వాపూర్, నాగిరెడ్డిపల్లి, లింగంపల్లి, మన్సాన్‌పల్లి, సాల్వాపూర్ కొన్నే, డబ్బుగుంటపల్లి గ్రామస్తులకు ఉపయోగపడుతుంది. ఫ్రీజర్ పడమటి కేశ్వాపూర్, గ్రామ సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో ఉంటుందన్నారు.అవసరమైన వారు బాబు 9010907059, కనకయ్య 9347562858 సచివాలయం సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

ప్రణయ్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-రఘునాథపల్లి

సమాజ సేవ చేసే స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు గురువులకు పేరు తీసుకురావాలని సివిల్‌లో ఐఏఎస్ సాధించిన రఘునాథపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ ప్రణయ్ కుమార్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే కావాంపల్లి సత్యనారాయణ సన్మానం చేశారు. బుధవారం హైదరాబాదులోని తాజ్ కృష్ణ హొటల్‌లో ఐఏఎస్ సాధించిన కొయ్యడ ప్రణయ్ కుమార్‌ను పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన ప్రణయ్ కష్టాలను అధిగమించే కలెక్టర్ స్థాయికి రావడం అభినందించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో సమాజ సేవ చేసే స్థాయికి మీరు ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌టీఎస్ ఆఫీసర్ భారత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలో బచ్చన్నపేట పిఏసిఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అయనను పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణ చందర్, సతీమణి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలని తహశీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తబూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్‌పోల్ స్లిప్పులను, ఓటర్ గైడ్ లైన్ బుక్కులను, ఓటర్ హెల్ప్‌లైన్ కరపత్రాలను, ఓటరు పోల్ చిట్టీలను మే 2నాటికి పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు

వయోవృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు సీడీపీఓ, స్వీప్ ప్రోగ్రాం ఇంచార్జీ ఫ్లోరెన్స్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వయో వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులకు వీలుగా ఓటు వినియోగించుకునేలా, ఆటోలు, వీలు చైర్లు అందుబాటులో ఉంచుతామన్నారు.ఎవరైనా ఇప్పటికీ కూడా ఓటునమోదు చేసుకోనట్లయితే నమోదు చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలోతహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీఓ సుధీర్ కుమార్, అంగన్ వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నవతెలంగాణ-గూడూరు



ఇంటర్ పరీక్ష ఫలితాల్లో గూడూరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, టిటిడబ్ల్యూఆర్ జెసి బాయ్స్ దామరవంచ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బ్రాహ్మణపల్లి, మాత్మ జ్యోతి పూలే రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 67 మంది విద్యార్థులకు 35 మంది ఉత్తీర్ణతతో 52.23 శాతం, ద్వితీయ సంవత్సరంలో 87 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 74 మంది ఉత్తీర్ణత 85 శాతం సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో కాలేజీ ఫస్ట్ జి.భూమిక 866/1000, ద్వితీయ యు.రవళి 865/1000, బైపీసీ సెకండియర్ ప్రథమ స్థానం యు.రుచిత 865/1000, ద్వితీయ స్థానం పి.శివాని 942/1000, ఎంపీసీ, బైపీసీలో 100 శాతం విద్యార్థులను ఉత్తీర్ణులయ్యారు. సీఈసీ సెకండ్ ఇయర్‌లో ప్రథమ స్థానం ఎస్.రాజశేఖర్ 800/1000, ద్వితీయ స్థానం వైష్ణవి 779/1000, ఎంపీసీ ఫస్టియర్‌లో జి.రచిత 361/470, బైపీసీ ఫస్ట్ ఇయర్‌లో చరణ్య 431/440, సిఈసి ఫస్టియర్లో బి.హర్షిత 346/500 ఉత్తీర్ణులై ప్రతిభను కనబరిచినట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుమన్ తెలిపారు. టిటిడబ్ల్యూ ఆర్‌జెసిబాయ్స్ దామరవంచ విద్యార్థులు ఎంపీసీసెకండ్ ఇయర్‌లో 33 మంది హాజరు కాయ 33 మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీలో 11 మంది హాజరు కాగా 11 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ ఫస్టియర్‌లో 24 మంది కి 20 మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీలో 20 మందికి 17 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ ముత్తయ్య తెలిపారు. కేజీబీవీలో ద్వితీయ సంవత్సరంలో 51 విద్యార్థులకు 49 మంది ఉత్తీర్ణతతో 96 శాతం, మొదటి సంవత్సరంలో 33 విద్యార్థినీలకు 25 ఉత్తీర్ణతతో 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ టాపర్లుగా బి.అనూష బైపిసి సెకండ్ ఇయర్ 915/1000, కె.రచన ఎంపీసీ సెకండ్ ఇయర్ 890/1000, బి.మంజుల బైపిసి ఫస్టియర్ 360/440, కె.అక్షిత ఎంపీసీ ఫస్టియర్ 335/ 470 ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ బి.సునీత తెలిపారు. మాత్మ జ్యోతి పూలే జూనియర్ కళాశాలలో ఎంపీసీలో మొదటి సంవత్సరంలో 31 విద్యార్థులకు 26 మంది ఉత్తీర్ణతగా సాధించగా వి.సౌజన్య 418/440, ఎంపీసీలో మొదటి సంవత్సరంలో 36 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 27 మంది ఉత్తీర్ణులయ్యారు. వి.అక్షత 458/470 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్వేత తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మరిపెడ




ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యున్నతమైన మార్కులను సాధించి ప్రతిభను చాటారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో బైపిసి విభాగం నందు బి.నవీన్ 911మార్కులు, ఏ.మధు 874 మార్కులు, బి.అఖిల్ 871, ఎం.అనుష 837, ఎంపీసీ విభాగంలో బి.అనురాధ 811మార్కులు, హెచ్ఈసిలో నందు జి.గీతిక 578, జి.నవ్య 543 సాధించగా.. ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ విభాగంలో బి.సంకీర్తన 417 మార్కులు, డి.మనోహర్ 403 మార్కులు, బైపీసీలో బి.సుదేష్‌కుమారి 335మార్కులు, టీ.తరుణ్ కుమార్ 279 మార్కులు, హెచ్‌ఈసిలో పి.సాయికుమార్ 347, సిఈసిలో పి.జస్వంత్ 221 సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన కళాశాల విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు, అధ్యాక బృందం అభినందనలు తెలిపారు.

ఆదర్శంగా నిలిచిన ఆదర్శ పాఠశాల...

నెల్లికుదురు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల ఆదర్శంగా నిలిచిందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఇంటర్‌లో ప్రతిభా కనబరిచిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల కళాశాలలో విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఎంపీసీ గ్రూపులో ఎర్ర శ్రావణ్‌కుమార్ 470 మార్కులకు 442, పొట్టకార్ల అర్చన 470 మార్కులకు 440, బైపిసిలో ఎం.సింధు 440 మార్కులకు 336, జి.శ్రావణి 440 మార్కులకు 349 సాధించి ప్రతిభ కనబరిచారన్నారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులోని జనిగల శ్రావణి వెయ్యి మార్కులకు 980, బి.సాహితి వెయ్యి మార్కులకు 976, మార్గ మేఘన వెయ్యి మార్కులకు 972 సాధించారన్నారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో కన్నా పూజ 1000 మార్కులకు 928, సింగారపు అక్షయ 917 సాధించిందని, సీఈసీలో సృజన కుమార్ వేయి మార్కులకు 794, భూక్య అనిల్ 791 సాధించారని తెలిపారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఏడవ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ...



గార్ల : ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు తెలిపారు.ప్రథమ సంవత్సరంలో 84మంది విద్యార్థులకుగాను 41మందివిద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఎంపిసి టి.శ్రీజ 446, సిఇసిలో వి.సాయి 399, ఎంపిసిలో కె.కృతజ్ఞ 395, సిఇసిలోకె మోనాలిసా 391 సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 86 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 59 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపిసిలో కె.దివ్యశ్రీ,941, బైపిసిలో ఎన్.చందన శ్రీ 912, ఎంపిసిలో జె.భార్గవి 899, జి.ఉషశ్రీ 889, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సమత ప్రభంజనం...

తొర్రూరు : ఇంటర్ ఫలితాల్లో స్థానిక సమత జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో ఎస్.శివానంద్ 1000 మార్కులకు గాను 952, జి.రాజేష్ 906, బైపిసిలో ఎండి హబీబా 889, బి.సరిత 810, సీఈసీలో బి.రమ్య 747, ప్రథమ సంవత్సరంలో బైపీసీలో బాలకృష్ణ 440 మార్కులకు గాను 400 సాధించారు. మంచి ఫలితాలు సాధినందుకు కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ జే.రవీందర్ అభినందించారు.

బయ్యారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రథమ సంవత్సరం 73 శాతం, ద్వితీయ సంవత్సరం 86.58 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కందకట్ల కోటేష్ తెలిపారు. ప్రథమ సంవత్సరం 74 విద్యార్థులకు 54 మంది, ద్వితీయ సంవత్సరం 82 విద్యార్థులకు 71 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. ప్రథమ సంవత్సరంలో శ్రావణి, లోకేష్, ప్రకాష్, ద్వితీయ సంవత్సరంలో గౌతమి, ప్రవళిక, నవ్య ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.



మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ...

లింగాలగణపురం : తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ బుధవారం విడుదలైన ఫలితాలలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి ఘన విజయం సాధించారని ప్రిన్సిపాల్ పుష్పకుమారి తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 46 మంది విద్యార్థులకు 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు 74 శాతం ఉత్తీర్ణత సాధించింది ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో నోముల కార్తీక్ 936/1000, బైపీసీలో బండారి కళ్యాణి 966/1000, సిఈసిలో దామెర రాజశ్రీ 926/1000, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో గవ్వల మనిషా 445/470, బైపీసీలు సలేందర్ సాత్విక 431/440, సిఈసిలో బోయిని మనీషా 478/500 విజయం సాధించారు. వారిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

జాబ్ కార్డున్న ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలి

- అడిషనల్ డీఆర్‌డీఓ వసుమతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



జాబ్ కార్డున్న ప్రతి కుటుంబానికి ఉపాధిహామీ పనులు కల్పించాలని ఉపాధిహామీ మండల ఏపీఓ హరీష్‌ను భూపాలపల్లి జిల్లా అడిషనల్ డీఆర్‌డీఓ వసుమతి ఆదేశించారు. బుధవారం మండలంలోని చూపించాలని రుద్రారం, కొండంపేట గ్రామపంచాయతీల పరిధి చెరువుల్లో ఫిష్ బ్రీడింగ్ పనుల ను పరిశీలించారు. కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు రూ.300 కూలీ వస్తుందని వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు సేద తీర్చుకోవడానికి నీళ్లు, నీడ కోసం చలువ పందిళ్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హరీష్, ఈసీ మంగీలాల్, టెక్నికల్ అసిస్టెంట్స్ రమేష్, శైలజ , పంచాయతి కార్యదర్శులు చరణ్, కుమారస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్స్ రవిశంకర్, రాజేందర్, మహేష్ ,ఉపాది కూలీలు పాల్గొన్నారు..

గోదావరి నదిలో దూకి ఆత్మహత్యాయత్నం..

- మహిళలను కాపాడిన కాళేశ్వరం పోలీసులు

నవతెలంగాణ-మహాదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను కాళేశ్వరం ఎస్సై భవాని సేన్, సిబ్బంది కాపాడారు. కాలేశ్వరం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ములుగు ఘనపూర్‌కు చెందిన మహిళ మామిడాల లీల అనారోగ్య పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై బుధవారం కాళేశ్వరం గోదావరి నదిలో దూకి ఆత్మయత్నానికి పాల్పడింది. స్థానికులు గమనించి స్థానిక ఎస్ఐకి సమాచారమిచాచరు. దీంతో సంఘటన స్థలానికి ఎస్సై తో పాటు సిబ్బంది వెళ్లి మహిళను కాపాడారు.

తెలంగాణలో బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- బీజేపీ, బీఆర్ఎస్ దొందూదొందే
- మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ- ములుగు



తెలంగాణలో బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయని, 10 ఏండ్లు పాలించి లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని, బీజేపీ, బీఆర్ఎస్ దొందూదొందేనని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలం రామంజాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కు చెందిన డీసీసీబీ డైరెక్టర్ నర్సాపూర్ సహకార సంఘం చైర్మన్ మాడుగుల రమేష్, నర్సాపూర్ ఎంపీటీసీ గోపు స్వప్న వాసుదేవారెడ్డి, నల్లగుంట మాజీ సర్పంచ్ మండల శ్రీధర్ రెడ్డితో పాటు ఉప సర్పంచ్ భూక్య శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు సదా రమేష్, ఆత్మ డైరెక్టర్ మండల మధుకర్‌రెడ్డి, నారాయణ గిరిపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు చలువాజి రాజు, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ళ నర్సింహ రెడ్డి, మట్ల వాసుదేవారెడ్డి, మోరే సంపత్, శివతోపాటు సుమారు 200మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిరిగానే దేశంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. కేసీఆర్ 10 యేండ్ల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేశారని, బీజేపీ మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తుందని విమర్శించారు. మేము గేట్లు తెరిచాం ఇక బీఆర్ఎస్ ఖాళీ అవడం ఖాయమని అన్నారు. ప్రజలందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని, రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 5 గ్యారంటీ లు అమలు చేశామని, ఆగస్టు 15 లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఎంజేపీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ, బీపీసీ, గ్రూపులోని విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో ఏ వంశీకృష్ణ 964/1000, ఎస్ విశాల్ 963/1000, ఎం నిఖిల్ 879/1000 మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 93 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంపీసీలో వి సాయిచరణ్ 463/470, ఎం. శ్రావణ్ కుమార్ 458/470, పి దినేష్ 452/ 470, సిఈసిలో జి వివేక్ 467/500, పి రామ్‌చరణ్ 465/500, ఎస్ అజయ్ 439/ 500 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం 85 మంది విద్యార్థులు హాజరుకాగా 85 మంది ఉత్తీర్ణుల య్యారని, మొదటి సంవత్సరంలో 111 మంది విద్యార్థులు హాజరు కాగా 103 మంది ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ అలబోజు వెంకటేశ్వర్లు తెలిపారు.



ఇంటర్ పరీక్షల్లో గిరిజన బాలికల ప్రభంజనం

ప్రిన్సిపాల్ వసుంధర

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి గణపురం ప్రాంతంలోని రెసిడెన్షియల్ గిరిజన బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలలో బాలికలు అధిక ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర తెలిపారు. మొదటి సంవత్సరం జనరల్ గ్రూపులలో 70 శాతం రెండో సంవత్సరం జనరల్ గ్రూపులలో 88శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఒకేషనల్ రెండో సంవత్సరం ఒకేషనల్ వరుసగా 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం బైపీసీలో శ్రీజ, ఎంపీసీలో అనుమ నిఖిత, సీఈసీలో సౌజన్య, రెండో సంవత్సరం బైపీసీలో బోడ శైలజ, ఎంపీసీలో వి ప్రవళిక సీఈసీలో భూక్య కావేరీ టాపర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. కాగా ఉత్తీర్ణత పొందిన విద్యార్థులందరికీ ప్రిన్సిపాల్, లెక్చరర్లు అభినందనలు తెలిపారు.



ఇంటర్ పరీక్షల్లో గురుకులం బాలురదే పై చేయి

ప్రిన్సిపాల్ రాజారామ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఇటీవల జరిగిన ఇంటర్ బోర్డు పరీక్షల్లో గురుకుల కళాశాల నుండి బాలురు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజారామ్ తెలిపారు. ఇందులో బైపీసీ నుండి వీరన్న అనే విద్యార్థి 900 మార్కులు ఎంపీసీ నుండి అనిత అనే విద్యార్థిని 896 మార్కులు హెచ్ఈసి నుండి నాగచైతన్య 891 మార్కులు సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరంలో సాయి తేజ 931 మార్కులు సాధించినట్లు తెలిపారు. బాలురు గురుకులం నుండి ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు లెక్చరర్లు అభినందించారు.



ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య

నవతెలంగాణ-మహాదేవపూర్

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో సుమేరా అంజుం 974 ఎంపీసీలో ఎండీ సానియా 911, సీఈసీలో రంగు వినయ్ కుమార్ 695, హెచ్ఈసీలో కీర్తి చైతన్య 799మార్కులు సాధించారు. ఒకేషన్ లో రేగేళ్ళ భాగ్య 926, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో జిల్లా టాపర్‌గా సిహెచ్ రఘువర్ధన్ 432, బైపిసి విభాగంలో పి సదాశివ్ 382, సిఈసీ లో విజయ్ 349, హెచ్ఈసీలో సిహెచ్ రేష్మా 296, ఒకేషనల్ లో ఎం అపర్ణ 349మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం 117 విద్యార్థులకు గాను 77శాతంగా 90 మంది విద్యార్థులు,103 మంది విద్యార్థులకు గాను 68శాతంతో 70 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిహెచ్ రఘువర్ధన్‌తోపాటు విద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు సిహెచ్ ప్రసాద్, పోచయ్య, బోధ నేతర సిబ్బంది లక్ష్మణ్, రమాకాంత్ అభినందించారు.

ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో బుధవారం కాటారం డిఎస్పి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ప్రతి డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని, బండికి సరైన ధృవపత్రాలు ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. లేదంటే చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు అనంతరం కాలేశ్వరం చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్సై భవాని సేన, ఏఎస్ఐ రాజేశం, సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

మందస్తు నిధులు మంజూరు : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-మహాదేవపూర్

అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు 25 శాతం నిధులు ముందస్తు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మహాముత్తారం మండలం ఆంజనేయపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలల్లో చేపట్టనున్న మరమ్మత్తు పనులను పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో 9 రకాల పనులు చేపట్టడానికి అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ఆహ్లాదకరంగా తయారు చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్లోరింగ్, మంచినీరు, రూఫ్ లీక్, విద్యుత్, వైట్ వాష్ తదితర పనులు చేపట్టేందుకు రూ.3.64లక్షలు మంజూరు చేసినట్టుపేర్కొన్నారు. అనంతరం రాజు గృహాన్ని సందర్శించి మంచినీటి సరఫరా ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఏదేని సమస్య వచ్చి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే పాఠశాలలోని బోరు ద్వారా నీటిని సరఫరా చేయాలని తెలిపారు. అంతకు ముందు మహాముత్తారంలోని దండిగ సమ్మక్క, లింగంపల్లి కమల గృహాలను సందర్శించి మంచినీటి సరఫరా విధానాన్ని అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, పీఆర్ డీఈ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్సీసీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

ఎన్సీసితో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎన్సీసి అధికారి గుండెల్లి రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని మొట్లపల్లి జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ అజయ్ నందన్ కందూరి ఆదేశాల మేరకు రెండు సంవత్సరాలు శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్సీసి విద్యార్థులకు ఏ సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎన్సీసి అధికారి మాట్లాడుతూ ఎన్సీసితో విద్యార్థులకు ఉద్యోగాలలో ఒక శాతం రిజర్వేషన్ ఉంటుందని ఎన్సీసి విద్యార్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్య ఉద్యోగాలలో ఉపయోగపడే ఈ సర్టిఫికెట్ కోర్సులో రెండు సంవత్సరాలలో డ్రిల్, ఆయుధాల వినియోగం, మ్యాప్ రీడింగ్ అంశాలతో పాటు శారీరక, మానసిక వికాసాలతో కూడిన దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు, కమ్యూనికేషన్స్, సమాజంలో ఉన్న రుగ్మతలైన వరకట్న దురాచారం, లంచగొండితనం వంటి అంశాలతో పాటు మొక్కలు నాటుట వాటిని సంరక్షించుట పలు అంశాలపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించినట్టుతెలిపారు.రెండు సంవత్సరాల శిక్షణలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఏ సర్టిఫికెట్స్ బహుకరించారు. కార్యక్రమంలో హవాల్దారు ఉమేష్ పాస్తే,హవాల్దారు దాదా పీర్ ముళ్లలు, సీనియర్ ఎండి రజాక్, పవిత్ర, మేఘన, రాజ్ కుమార్, అక్షిత్, ఆకాష్, అఫ్రోజ్, సిద్ధు, ఎన్సీసి విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ప్రతి ఓటరు నిర్భయంగా రాబోయే పార్లమెంట్ పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని ఏటూరునాగారం ఏఎస్పీ మహేష్ గీతె బాబా సాహెబ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో క్రాస్ రోడ్డు నుంచి చివరి వాడ వరకు సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. దళిత వాడ, గల్లిలలో సైతం ర్యాలీని కొనసాగించారు. మే 13న పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయన్నారు. ఎవరు కూడా బయపడకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనొవద్దని హితవు పలికారు. ప్రభుత్వం, పోలీసులు ఓటరుకు అండగా ఉంటుందన్నారు. పోలింగ్ స్టేషన్‌లకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. శాంతిభద్రతలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్‌ను పాటించాలని కోరారు. కార్యక్రమంలో సీఐ మండల రాజు, ఎస్సై గుర్రం కష్ణప్రసాద్, కన్నాయగూడెం ఎస్సై సురేష్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

నూతన పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-మంగపేట

మండలంలో నూతనంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా పరిశీలించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ తో కలిసి బుధవారం మండలానికి వచ్చిన ఆమె మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన 214ఏ తొండ్యాల లక్ష్మీపురం, 218ఏ నరేంద్రరావుపేట, 235ఏ కొత్త చీపురుదుబ్బ, 239ఏ శనిగకుంట పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ సంబంధిత పోలింగ్ కేంద్రాల బిఎల్‌ఓలతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్స్, లైటింగ్, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, టాయిలెట్స్ వంటి తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కష్ణ ప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ మల్లేశ్వరరావు, ఆర్ఐ శ్రీను, నూతన పోలింగ్ కేంద్రాల బిఎల్‌ఓ లు మంకిడి శివ, తాటి సునీత, కొమరం చంద్రకళ, పెండ్యాల సుజాత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్ వాడిల్లో ఘనంగా వార్షికోత్సవం

నవతెలంగాణ-మల్హర్‌రావు

అంగన్ వాడిల మహాదేవ్ పూర్ ప్రాజెక్టు సిడిపిఓ రాధిక,మండల సూపర్ వేజర్ సరస్వతి ఆదేశాల మేరకు మండలంలోని పెద్దతూండ్ల (నారాయణపల్లి సెంటర్-3)లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 3నుంచి 6 సంవత్సరాల చిన్నారులతో విభిన్నమైన వేషధారణ వేయించి ఆటలు, పాటలు, నృత్యాలు చేయించారు. ప్రీస్కూల్ విద్యార్థులకు అభివద్ధి నివేదికలను అందించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు మానసిక ఒత్తిడికి గురికాకుండా క్రమశిక్షణతో ఉంటారని చెప్పారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా చిన్నారులు, కిషోర్ బాలికలు,గర్భిణీలకు అనేకమైన సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, సౌజన్య, రమాదేవి, భారతి, ఆయాలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానం.. విద్యార్థులకు అభినందనలు

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ములుగు జిల్లాలను ప్రథమ స్థానంలో నిలిపిన విద్యార్థులకు, కృషి చేసిన ఇంటర్మీడియట్ శాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ అభినందనలు తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఇంటర్మీడియట్ జిల్లా అధికారి పి వెంకటేశ్వర్లు కలిసి పుష్పగుచ్చం అందించారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా సీనియర్ ఇంటర్ (సెకండ్ ఇయర్) ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలోనే ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, జూనియర్ ఇంటర్ (ఫస్ట్ ఇయర్) మూడవ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు, కృషి చేసిన ఇంటర్మీడియట్‌శాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థుల విజయ దుందుభి

- ఎంపీహెచ్‌డబ్ల్యు విద్యార్థి జె నాగజ్యోతికి జిల్లాలో ప్రథమ స్థానం(979)
- డీఈఓ జి పాణినీ, జిసిడిఓ రమాదేవి అభినందనలు

నవతెలంగాణ-ములుగు



ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థుల విజయ దుందభి మోగించారని, వాజేడు పాఠశాల చెందిన ఎంపి హెచ్‌డబ్ల్యు విద్యార్థి జే నాగజ్యోతి 979 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణినీ, జిసిడిఓ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లాలో 9 కస్తూరిబా బాలిక విద్యాలయాల్లో ఇంటర్ ఫలితాలలో 87 శాతం బాలికలు ఉత్తీర్ణులైనట్టు చెప్పారు. మొత్తం 340మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరు కాగా 301 విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు చెప్పారు. వారిలో బైపీసీ గ్రూపులో కేజీబీవీ వెంకటాపూర్ విద్యార్థి టి దుర్గాభవాని 969 మార్కులు, ఎంపీసీ గ్రూప్‌లో కేజీబీవీ వెంకటాపూర్ విద్యార్థి టీ కరిష్మా 955 మార్కులు సాధించారని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీహెచ్‌డబ్ల్యు కేజీబీవీ వాజేడు విద్యార్థి 463 మార్కులను సాధించి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. కేజీబీవీ గోవిందరావుపేట ఎం దేనితా ఎంపీసీ గ్రూపులో 441 మార్కులు, బైపీసీ గ్రూపులో కేజీబీవీ జవహర్ నగర్ కే దివ్య 427 మార్కులు సాధించినారన్నారు. విద్యార్థులను డీఈఓ అభినందించారు. జిసిడిఓ రమాదేవి, పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు ఉపాధ్యాయిని లు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.



ప్రభుత్వ కళాశాల విద్యార్థుల హవా...

- ఇంటర్ ఫలితాల్లో జిల్లా టాపర్లుగా మాధురి, అజయ్
- 100 శాతం ఉత్తీర్ణత సాధించిన వెలుగు కళాశాల

నవతెలంగాణ-చిట్యాల

ఇంటర్ ప్రథమ ద్వితీయ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శరధతి తెలిపారు. ఇంటర్ ఎంపీసీ ఫస్టియర్ విద్యార్థి మాధురి 463 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో అజయ్ 978మార్కులు సాధించి జిల్లా టాపర్లుగా నిలిచినట్లు ప్రిన్సిపల్ శరధతి తెలిపారు. ఫస్ట్ ఇయర్‌లో 61 శాతం, సెకండియర్‌లో 81 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.మండల కేంద్రంలోని కసుర్బాగాంధీ గురుకుల విద్యార్థులు కూడా ఉత్తమ ఫలితాలు సాధించినట్లు గురుకులం ప్రత్యేక అధికారి సుమలత తెలిపారు. సీఈసీ ఫస్ట్ ఇయర్ లో వేముల రమ్య 445, బానోతు స్రవంతి410, ఎంపిహెచ్‌డబ్ల్యూలో కాసబోయిన అక్షయ462, అజ్మీర స్రవంతి449, సీఈసీ సెకండియర్‌లో కోడి మాల స్రవంతి812, ఓనాల సిరి768, సెకండ్ ఇయర్ ఎంపీహెచ్డబ్ల్యు బండారి సాయి సజన960, జి జీవన926, బొట్ల బావని 912 మార్కులు సాధించినట్లు సుమలత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ బిక్షపతి తెలిపారు. ఎంపీసీ సెకండ్ ఇయర్ లో ఎం శ్రీజ



ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభంజనం

- జిల్లా టాపర్లుగా విద్యార్థులు

నవతెలంగాణ-మంగపేట

ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాల్లో ఏక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ములుగు జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో మంగపేట ప్రభుత్వ కళాశాల 98.2శాతం ఫలితాలను సాధించి కళాశాలల ఫలితాల్లో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రధానాచార్యులు గూళ్ల వెంకటయ్య ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని షేక్ సనా 967/1000 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్టు చెప్పారు. బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి దీగొండ సత్యవర్ధన్ 958/1000మార్కులతో జిల్లా ద్వితీయర్యాంక్ పొందాడని తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 80మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 68 మంది విద్యార్థులు ఉతీర్ణులై 85శాతం ఉతీర్ణత సాధించారని, ఎంపీసీలో అఫీరా 453/470 మార్కులతో 96.3శాతంతో ప్రథమ సంవత్సరంలో కళాశాల టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య, అధ్యాపకులు రేణుకాదేవి, జ్యోతిర్మయి, సంతోష్ కుమార్, లక్ష్మణ, అనిల్ కుమార్, రవీంద్రనాయక్, శ్రీనివాస్, చిరంజీవి, రాజు, వైష్ణవి, వందన మరియు బోధనేతర సిబ్బంది దేవదాసు, లక్ష్మీ, శ్రీకాంత్ కలిసి విద్యార్థులను అభినందించారు.

ఇంటర్ విద్యార్థులకు అభినందనలు

- ఫలితాల్లో జిల్లా మొదటి స్థానం
- ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 82.95శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానం
- మొదటి సంవత్సరం ఫలితాల్లో 70.1 శాతం సాధించి మూడోస్థానం
- జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి పి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- ములుగు



ఇంటర్ పరీక్ష ఫలితాలలలో ములుగు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందినదని ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి పి వెంకటేశ్వర్లు అభినందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1695 విద్యార్థులు హాజరై 1406 మంది ఉత్తీర్ణత సాధించారని ద్వారా 82.95 శాతం సాధించి జిల్లా మరొకసారి ప్రథమ స్థానం పొందిందన్నారు. ప్రథమ సంవత్సరంలో 1717 విద్యార్థులు హాజరు కాగా 1202 మంది ఉత్తీర్ణత సాధించారని వలన 70.1 శాతం సాధించి రాష్ట్రంలో మూడవ స్థా నంలో నిలిచిందని తెలిపారు. ఒకేషనల్ విద్యలో కూడా 233 విద్యార్థులకుగాను 183 విద్యార్థులు పా సై జిల్లా మూడవ స్థానం సాధించింది మొదటి సంవత్సరంలో బాలురు 888 మందికి గాను 553 ఉత్తీర్ణత సాధించారాని వలన 62.27 శాతం సాధించారనీ, బాలికలు మొదటి సంవత్సరం 829 మందికి గాను 649 ఉత్తీర్ణతతో 78.29శాతం సాధించారని, రెండో సంవత్సరం బాలురు 928మందికి గాను 729 మంది ఉత్తీర్ణతతో 78.56 శాతం సాధించారనీ రెండో సంవత్సరం బాలికలు 767 మందికి గాను 679 ఉత్తీర్ణతతో 88.27 శాతం సాధించారన్నారు. ఒకేషనల్ బాలురు 60మందికి గాను 44మంది ఉత్తీర్ణతతో 67.69 శాతం సాధించారని, బాలికలు ఒకేషనల్ 168 మందికి గాను 139 పాస్‌తో 82.74 శాతం సాధించారన్నారు. బాలురు కంటే బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 24 నుండి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని, ఈనెల 25 నుండి మే 2 వరకు సంబంధించిన కళాశాలలో పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు. రీకౌంటింగ్, రివెరిఫికేషన్ కోసం విద్యార్థులు నేటి నుండి మే 2 వరకు బిఐఈ వెబ్సైట్‌లో ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని సూచించారు. http://tsbie.cgg.gov.inలో రీకౌంటింగ్ ఫీ హండ్రెడ్ ఫ్రీ వెరిఫికేషన్ ఫీ రూ, 600 ఒక్కొక్క పేపర్‌కి చెల్లించాలని తెలిపారు.

స్నేహితుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలకేంద్రంలోని అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్లో బుధవారం జరుగుతున్న స్నేహితురాలి ఓదమ్మ కూతురు వివాహానికి పదవ తరగతి 1991-92 బ్యాచ్ స్నేహితులు 24 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో 1991లో పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితురాలు ఓదమ్మ భర్త కొంతకాలం కిందట మరణించింది. విషయం తెలుసుకున్న మిత్ర బృందం34 మంది కలిసి స్నేహితురాలి కూతురు పెళ్ళికి హాజరై ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, రూపావతి, ప్రకాష్ రెడ్డి, జయ శంకర్, వెంకన్న, యాకూబ్, షరీఫ్, అక్బర్, రమేష్, శ్రీనివాస్, మలహల్ రావు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు సుధాకర్ కుటుంబానికి సీతక్క పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల



మావోయిస్టు అగ్ర నేత సిరి పల్లి సుధాకర్ అలియాస్ శంకర్రావు అతని భార్య రజిత ఇటీవల ఛత్తీస్‌ఘడ్‌లో జరి గిన భారీ ఎన్కౌంటర్‌లో మృతి చెందా రు. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క బుధవారం మండలంలోని చల్ల గరిగ గ్రామంలోని సిరిపెల్లి సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సిరిపేల్లి సుధాకర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. వారి వెంట కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన

పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని మందలోరిపల్లి గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి, భూలక్ష్మి, పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో రాష్ట్రంలో వర్షాలు సక్రమంగా కురిసి పంటలు బాగా పండి రైతులందరూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, సంగి రవి, స్థానిక మాజీ సర్పంచ్ కట్కూరి నరసింహారెడ్డి, పార్టీ మండల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-గణపురం

మండలం లోని రంగారావుపల్లి గ్రామంలో బుధవారం శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో వెనుకంజ...

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామపరిధి జంగిడిపల్లిలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఈ సంవత్సరం ఇంటర్ ప్రథమ,ద్వితీయ పరీక్షల ఫలితాల్లో మోడల్ పాఠశాల వెనుకబడింది. పాఠశాలలోని ప్రథమ సంవత్సరంలో ఎంపిసి, బైపీసి, సిఇసి గ్రుపుల్లో మొత్తం విద్యార్థులు 63 విద్యానభ్యసించగా 13 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులై 21 శాతం సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 63 మంది విద్యార్థులు విద్యానభ్యసించగా 20 మంది ఉత్తీర్ణులై 32 శాతం సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో ఎన్. స్వేత 431,ఎంపిసి సెంకర్ ఇయర్‌లో టి విజయ్ కుమార్ 935, సిఈసి ఫస్ట్ ఇయర్ 477 వైష్ణవి, సెకండ్ ఇయర్ లో 732 పూర్ణ చందర్ సాధించి కళాశాల టాపర్లుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్స్ పాల్ ధూడ వెంకటేశ్వర్లు తెలిపారు.

తాడిచెర్ల కళాశాలలో తగ్గిన ఉత్తీర్ణత

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రిజల్ట్ గత సంవత్సరం కంటే ఉత్తీర్ణత పడిపోయింది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మొత్తం 68 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణులై 50 శాతం సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో మొత్తం విద్యార్థులు 55 మంది పరీక్షకు హాజరు కాగా 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 52 శాతం సాధించారు.ఎంపిసి ప్రథమ సంవత్సరంలో 438 మార్కులతో కాలేజి టాపర్ గా రామిడి చాందిని,సెకండ్ ఇయర్ 892 మార్కులు లింగం మీనాక్షి, బైపిసి సెకండ్ ఇయర్ 854 మార్కులు నవిత,సిఈసి సెకండ్ ఇయర్ 617 మార్కులతో సూరం రమ కాలేజి టాపర్లుగా నిలిసినట్లుగా కళాశాల ఇంఛార్జి ప్రిన్స్ పాల్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

కాస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో...

మండలంలోని దుబ్బపేటలోని కాస్తూబ్బా గాంధి ఆశ్రమ పాఠశాలలో ఎంపీ హెచ్ డబ్ల్యూ ఫస్ట్ ఇయర్ లో 15 మంది బాలికలకు 12 మంది ఉత్తీర్ణులై 80 శాతం, ఎంపిహెచ్ బ్ల్యూ సెకండ్ ఇయర్‌లో 13 మంది బాలికలకు 12 మంది బాలికలు ఉత్తీర్ణులై, 92 శాతం సాధించారు.సిఈసి సెకండ్ ఇయర్‌లో 10 బాలికలకు ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణులై 20 శాతం సాధించారు. ఎంపీహెచ్ డబ్ల్యూ ప్రథమ సంవత్సరంలో 424 మార్కులతో ఎస్ నందిని, సెకండ్ ఇయర్ 839 మార్కులతో పి మల్లీశ్వరి కాలేజి టాపర్స్ గా నిలిచినట్లు కళాశాల ప్రిన్స్ పాల్ తెలిపారు.

ఉచిత క్రీడా శిక్షణా శిబిరం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర్ తుకారాం డీజీఎం (పర్సనల్) బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు, సింగరేణి ప్రభావిత పరిసర ప్రాంతాల పిల్లలకు బాస్కెట్ బాల్ 20 మందికి, ఫుట్ బాల్ 25 మందికి, వాలీబాల్ 20 మందికి, హ్యాండ్ బాల్ 20 మందికి 25 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణా శిబిరం ఈనెల 26 నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో ప్రారంభమవుతుందని తెలిపారు. ఆసక్తి గలవారు అంబేద్కర్ క్రీడా మైదానంలో స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్మెంట్ వద్ద సంప్రదించాలని ఆయన సూచించారు.

అట్టహాసంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

హాజరైన మంత్రి సీతక్క

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం లోని రాయినిగూడెం గ్రామములో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథిగా మంత్రి డాక్టర్ సీతక్క హాజరయ్యారు. పచ్చని పాడిపంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



భానుడి భగభగ..



- మల్హర్‌లో 41.9డిగ్రీల సెల్సియస్‌ల ఉష్ణోగ్రత
- నిర్మానుష్యంగా మారుతున్న రహదారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో సూర్య ప్రతాపం మొదలైంది.ఎండల తీవ్రత రోజురోజుకు అధికామవుతోంది.పది రోజుల్లో పది డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగడంతో జనం తల్లడిల్లుతున్నారు.బుధవారం 41.9 డిగ్రిల సెల్సియస్‌గా నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 41.9 డిగ్రీలు నమోదు కావడం విశేషం.ఉదయం 9 గంటలకే భానుడు భగభగలు మొదలై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతున్నాయి. పనులమీద బయటకు వస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మధ్యాహ్నం వేళల్లో గ్రామాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. వాహనాల రాకపోకలు లేక రోడ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.ఎండల తీవ్రతకు జనం అనారోగ్యానికి గురవుతున్నారు.సీజనల్ వ్యాధుల కోసం ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. వడదెబ్బ లక్షణాలతో జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు తదితర సమస్యలతో ప్రజలు మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్న పరిస్థితి.

ప్రేమ పేరుతో నయవంచన..

- యువతిని మోసగించి
- మరో పెండ్లికి సిద్ధమైన యువకుడు
- అడ్డుకున్న బాధితురాలు

నవతెలంగాణ-చిట్యాల

నేటి సమాజంలో యువతల పై ప్రేమ పేరుతో పెళ్లి పేరుతో మోసం చేస్తూ అనేక సంఘటనలు జరుగుతున్నప్పటికీ కట్టుదిట్టమైన చట్టాలు వచ్చినప్పటికీ మొగరాయుళ్ల చేతుల్లో ఇద్దరు మహిళలు బలైన సంఘటన చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకెళ్తే.. వరంగల్ జిల్లా దేశాయిపేట గ్రామానికి చెందిన మనుకొండ ప్రశాంత్, సంగేమ్ గ్రామానికి చెందిన లింగాల రవళి గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. గత మూడు సంవత్సరాల నుంచి ప్రేమ పేరుతో నమ్మబలికి పెళ్లి చేసుకుంటానని మోసం చేస్తూ వచ్చాడు. పెళ్లికి ససేమీర అనడంతో యువతి రవళి సంగెం పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రశాంతను పిలిచి విచారించి కేసు నమోదు చేసిన ట్లు యువతి తెలిపింది. సమస్య పరిష్కారం అయ్యే వరకు పెళ్లి చేసుకోవద్దని పోలీసులు ప్రశాంతను హె చ్చరించినట్లు పేర్కొంది. రవళిని పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి గత మూడేళ్ల నుండి మోసం చేస్తూనే మరో యువతితో బుధవారం పెళ్లికి రంగం సిద్ధం చేసుకుని పెళ్ళికొడుకు వేషంతో మండలం లోని జూకల్ గ్రామ శివారులోని బిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో



ముచినిపర్తి గ్రామానికి చెందిన మరొక యువ తితో పెళ్లికి సిద్ధమయ్యాడు. విషయం తెలుసుకున్న రవళి బిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌కు చేరుకుంది. పెళ్లి కొడుకు, వారి కుటుంబ సభ్యులను నిలదీసింది. తన ను మోసం చేశాడని పెండ్లి చేసుకోబోయే యువతి తల్లిదండ్రులకు కూడా తెలిపింది అయినా ఇవేమీ పట్టనట్లు ప్రశాంత్ పెళ్లికి సిద్ధమయ్యారు. పోలీసులను ఆశ్రయించి పెళ్లి కొడుకు తనను మోసం చేశా డని పెండ్లి ఆపివేయాలని తన గోడు పోలీసులకు తెలిపింది. ఈ క్రమంలో ప్రియురాలు రవళి ఫంక్షన్ హాల్‌లోకి పెళ్లి కొడుకు పెళ్లిని అడ్డుకుంటానని ఇష్టపడడంతో బంధువులకు ప్రియురాలి మధ్య వాగ్వానం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి పెండ్లి ఫంక్షన్ హాల్‌కు చేరుకొని ప్రశాంతును పోలీస్ స్టేషన్కు తరలించి విచారిం చారు. పెళ్లి కొడుకును పోలీస్ కస్టడీలో ఉంచుకు న్నారు. అయితే సంగెం పోలీస్ స్టేషన్లలో పెళ్ళికొడుకు ప్రశాంత్ పై కేసు నమోదు కావడంతో దానికి ఎస్ఐ అతనిని అక్కడికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై ప్రేమ పేరుతో యువతిని మోసం చేసి మరో యువతీనీ పెళ్లి చేసుకుంటానని పీటల దాకా తీసుకువచ్చి ఇద్దరు యువతుల్ని, మోసం చేసిన యువకుడిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరుతున్నారు.

బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో ఆదరించాలి : మంత్రి సీతక్క

నవతెలంగాణ- ములుగు(వెంకటాపూర్)

మహ బూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాంనాయక్‌ను భారీ మెజార్టీ తో ఆదరించాలని మంత్రి సీతక్క అభ్యర్థించారు. బుధవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో, నల్లగుంట రామాంజ పూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పేదలకు ఏడాదికి 100 రోజులు పని కల్పించాలని ఉపాధి హామీ చట్టం తీసుకచ్చిందని అన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కేవలం ఏడాదికి 42 రోజులె పని కల్పిస్తుందని, మళ్ళీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏడాదికి 100 రోజులు పని కల్పించడంతో పాటు గతంలో మాదిరిగానే పని ముట్లు అందిస్తామని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు అందిస్తామని అన్నారు. మహిళలు, యువకులు, శ్రామికులు, రైతుల తో పాటు ప్రతీ ఒక్కరికి సమన్యాయం అందించాలన్నదే రాహుల్ గాంధీ లక్ష్యం అన్నారు. బలరాం నాయక్ కి తోడుగా నిలిస్తే అండగా ఉంటాననీ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. 10ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి, ఆక్రమాలు తప్ప ఏమి లేవన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో 5న్యాయలతో ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.



అసెంబ్లీ ఎన్నికలలో 6గ్యారంటీలు ఇచ్చామనీ, ఇప్పటికే 5గ్యారంటీలను అమలు చేశాం రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి కృషి చేస్తామని అన్నారు. మన ప్రాంత బిడ్డ గతములో కేంద్ర మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీ తో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ - ములుగు

సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పిఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఓటరు తుది జాబితా రూపొందించాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు అందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్‌కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని అన్నారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ చివరి రోజు అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయం వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ 25 మధ్యాహ్నం 3 గంటల లోపు నామినేషన్ వేసే అవకాశం కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని అన్నారు. స్క్రుటిని ప్రక్రియ ముగిసిన తర్వాత ఆమోదించిన నామినేషన్ వివరాలు హార్డ్, సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు. ఏప్రిల్ 29 నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను హార్డ్,సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు. పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈవీఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రుపొందించి ఆ సమాచారం దరఖాస్తుదారులకు అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని అన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఇబ్బందులకు గురైతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ శాతంపై అందించే నివేదికలు పక్కాగా ఉండాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారం అందేలా చూడాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటర్ల తుది జాబితా రూపొందించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి అందించాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ పకడ్బందిగా జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమేషన్ ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ కే. సత్యపాల్ రెడ్డి, డిఈఓ పాణిని, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, బిసి వెల్ఫేర్ అధికారి రవీందర్‌రెడ్డి, తహసీల్దార్లు విజయ భాస్కర్, జగదీశ్వర్, ఎలక్షన్ సెల్ డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సీఐఎస్ఎఫ్ డ్రైవర్ మతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం జీడివాగు ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సీఐఎస్ఎఫ్ క్యాంప్ లో ప్లంబర్, డ్రైవర్‌గా పనిచేస్తున్న అనిల్ సుర్వేషి (35) మృతిచెందాడు. స్థానిక ఎస్సై కృష్ణ ప్రసాద్ కథనం ప్రకారం.. మృతుడు సుర్వేషి ఒడిషా రాష్ట్రంలోని దామన్‌గొడిలో సీఐఎస్ఎఫ్ క్యాంప్‌లో ప్లంబర్, డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడి బంధువుల వివాహం ఉన్నందున కారులో తన సొంత గ్రామమైన మహారాష్ట్ర అమృత్‌పూర్‌కు తన భార్య అయోధ్య కొడుకు రాజ్‌వీర్‌లతో ప్రయాణిస్తున్నాడు. జీడివాగు వద్ద ఇసుక లారీ అడ్డురాగా తప్పించబోయి చెట్టుకు కారు ఢీకొంది. దీంతో అనిల్ సుర్వేషి అక్కడికక్కడే మృతి చెందగా భార్య, కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. అతడి సోదరుడు బ్రహ్మదేవ్ సుర్వేషి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గ్రామపంచాయతీ శివారులోనీ నూతనంగా ప్రారంభించిన పెట్రోల్ బంక్ సమీపం పరకాల భూపాలపల్లి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు కొలిపాక రాజు (25) బుధవారం మృతిచెందాడు. మృతుడు రాజు తన స్నేహితులు మల్యాల అనిల్, కేంబర్తి భానుచందర్‌తో కలిసి మంగళవారం వారి బంధువులు ఇంటికి వెళ్లి ఇంటికి వస్తుండగా పెట్రోల్ బంకు సమీపంలో టాటా ఏసీ వాహనం సడన్ బ్రేక్ వేయడంతో దానికి తగిలి ముగ్గురు గాయపడ్డారు. ఇందులో రాజు తలకు తీవ్రంగా గాయాలు కాగా ఆయన పరిస్థిత విషమంగా ఉండడంతో ములుగు సామాజిక ఆసుపత్రి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం వరంగల్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చేల్పూర్ శివారు కుందూరు పల్లి గ్రామానికి చెందిన అల్లం ఐలయ్య (65) భార్యతో గొడవపడి క్షణికావేశంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అల్లం అయిలయ్య మూడు రోజుల క్రితం భార్యాభర్తలు గొడవ పడడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు ఆయనను వంద పడకల ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం పరకాల లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు మధుకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భూపాలపల్లి ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

నేడు ములుగు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం : కాంగ్రెస్

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజక ర్గ విస్తతస్థాయి సమావేశం నేడు గురువారం జిల్లా కేంద్రంలోని లీల గార్డెన్‌లో నిర్వహిస్తున్నామని సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో అశోక్ పటేల్ మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథిలుగా మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతారని అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.



నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

మాజీ సర్పంచ్ సునీల్ దొర

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో నేటినుంచి ఎంపిఎల్ -2 ముత్యాలమ్మ కప్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు, ట్రెండ్ యూత్ తాడ్వాయి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, గ్రామ పెద్దలు ఊకె రామయ్య లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో 42 జట్లు పాల్గొనబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, జాతీయభావానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విజేతలకు బహుమతులు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బంగారి రమేష్, తాటి రామచందర్, బంగారి సురేష్, ట్రెండ్ యూత్ అధ్యక్షులు మోకాళ్ళ బాలాజీ, ప్రధాన కార్యదర్శి మోకాళ్ళ వెంకటేష్, బంగారి అజయ్, మట్టం అజయ్, మోకాళ్ళ శీను, సూర్య సీనియర్ క్రీడాకారులు స్వామి, నరేష్, తరుణ్, ఉదయ్, సూర్యం పాల్గొన్నారు.



పోలీసుల తనిఖీలో రూ.1, 22,500 సీజ్

నవతెలంగాణ - తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం లో పోలీసుల వాహనా తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో కాటాపూర్ క్రాస్ వద్ద జాతీయ రహదారిపై స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. కాటాపూర్ గ్రామానికి చెందిన పాలకుర్తి సాయి బాబా వద్ద 60 వేల రూపాయలు, గోవిందరావుపేట మండల వాసి వద్ద 62,500 రూపాయలు, మొత్తం 1,22,500 రూపాయల ను ఇలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తుండడంతో స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్టు తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

ఉద్యాన పంటల సాగుపై రైతులకు విజ్ఞాన యాత్ర

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా రైతులకు దమ్మపేట మండలంలో ఆయిల్ పామ్, కోకో, వక్క, ఇతర ఉద్యాన పంటల సాగు పైన బుదవారం విజ్ఞాన యాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యాన అధికారి సూర్య నారాయణ పాల్గొని రైతులకు ఆయిల్ పామ్ తోటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కోకో , వక్క ఇతర పంటల సాగు పైన, వేసవి కాలం లో ఉద్యాన పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఉద్యాన అధికారి వేణు మాధవ్, దమ్మపేట ఉద్యాన అధికారి సందీప్, మైక్రో ఇరిగేషన్ ఇంజినీర్ వినోద్, ఆయిల్ పామ్ కంపెనీ ఆఫీసర్ నవీన్, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | ఏప్రిల్ 25, 2024 | www.navatelangana.com

ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలదే పైచేయి




నవతెలంగాణ-వరంగల్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలదే పై చేయి అని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కాక మాధవరావు తెలిపారు. బుధ వారం విడుదలైన ఇంటర్మీ డియట్ ప్రథమ, ద్వితీయ సం వత్సరం పరీక్ష ఫలితాల్లో వ రంగల్ జిల్లాలో మొత్తం ప్రథమ సంవత్సరం జనరల్ విభాగం లో మొత్తం 5123 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందులో 2661 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 52 శాతం గా ఉంది. రెండవ సంవత్సరంలో 5073 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3159 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరి ఉత్తీర్ణత 62 శాతం వత్తి విద్యా విభాగం లో మొదటి సంవత్సరం లో 784 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 391 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరి ఉత్తీర్ణత శాతం 50 శాతం, రెండవ సంవత్సరంలో 841 పరీక్షలకు హాజరు కాగా 517 ఉత్తీర్ణత సాధిం చారు. వీరి ఉత్తీర్ణత శాతం 61శాతం జిల్లాలో మొదటి సంవత్సరం (జనరల్) విబాగం లో బాలురు 2094 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 749 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలు మొత్తం 3029 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1912మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలు ఆధి క్యం సాధించారు. రెండవ సంవత్సరం జనరల్ విబాగం లో బాలురు మొత్తం 2036 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరు కాగా 952 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలు మొత్తం 3037 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 2207 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా బాలికలు పై చేయి సాధించారు. వత్తి విద్యా విబాగం లో మొదటి సంవత్సరం లో బాలు రు 293 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 96 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 491 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 303 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రెండవ సంవత్సరం లో బాలురు 273 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 96 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు మొత్తం 568 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 421 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా వరంగల్ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ జనరల్ మరియు వత్తి విద్యా విభాగంలో బాలికలు ఉత్తీర్ణత లో పై చేయి సాధించారని పేర్కొన్నారు.

సుమతిరెడ్డి మహిళా కళాశాలలో శ్రీథమ్-2024 వేడుకలు

నవతెలంగాణ-హన్మకొండ

హసన్‌పర్తి మండలం అనంతసాగర్ లోని సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి సంవత్సరం నిర్వహించే సంస్కృతిక కార్యక్రమం శ్రీథమ్ 2024 వేడుకలు ఈనెల 25 మరియు 26వ తేదీన నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ రాజశ్రీ రెడ్డి తెలిపారు. బుధవారం వారు వరంగల్ ప్రెస్క్లబ్లో శ్రీథ మ్ వేడుకల పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరద రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని మొదటి రోజు వేడుకలలో భాగంగా సాంప్రదాయ దినోత్సవం నిర్వహిస్తున్నామని భారతదేశంలో గల వివిధ సాంప్రదాయాలను ప్రదర్శించే విధంగా విద్యార్థుల వేషధనలు ధరించి వివిధ పండుగలను సంక్రాంతి సంబరాలు దీపావళి, హెూలీ ,ఉట్టి కొట్టడాలు మొదలగు కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే రెండవ రోజులో భాగంగా ప్రోనైట్ వేడుకలు నిర్వహిస్తున్నామని ఈ వేడుకలు హైదరాబాదులో అత్యంత ప్రసిద్ధి చెందిన క్రియారి బ్యాండ్ సంగీత కళాకారులతో నిర్వహిస్తున్నామని విద్యార్థుల నత్యాలు పాటలతో పాటు ర్యాంపుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా పుష్పలత, ఎం రంజిత్, వేదిక మరియు వేణుగోపాలస్వామి ఉంటారని తెలిపారు.



వేసవి క్రీడా శిక్షణ దరఖాస్తులకు నేడే చివరిరోజు

నవతెలంగాణ-హన్మకొండ

జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో హన్మకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమాల దరఖాస్తుల గడువు ఈ నెల 25 ముగియనున్నదని జిల్లా క్రీడలు, యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. పలు క్రీడాంశాలలో అనుభవజ్ఞులైన స్పోర్ట్స్ అథారిటీ కోచ్ లు, సీనియర్ క్రీడాకారుల ద్వారా నిర్వహించనున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రతిరోజు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు 25వ తేదీ సాయంత్రం 5గంటలోపు జెఎన్ఎస్ ఇండోర్ స్టేడియం , హనుమకొండ నందు ఆధార్ స్టడీ సర్టిఫికెట్లను తాము పేర్లు నమోదు చేసుకోవాలని గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు.మరిన్ని వివరాలకు శ్రీమన్నారాయణ 9441 08 6556, వి.నరేందర్: 9392015280, కే.ప్రశాంత్: 9949271564, కె.రమేశ్ 9849276234, ప్రభుదాస్ 9642963577, యం.డి.అఫ్జల్ 901 0002889, బి.విష్ణువర్ధన్ 7386469301, ఓ.శంకర్ 8008469219, కె.రాజు 9182854789, బి.జీవన్ 9440529916 పి. వెంకటేశ్వర్లు 90106 84926 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

జనజాతర సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ఆత్మకూరు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా మడికొండలో జరుగు జన జాతర మహాసభకు ఆత్మకూరు మండల కేంద్రం నుండి కాంగ్రెస్ శ్రేణులు మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో 2000 మంది తరలివెళ్లారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జెడ్పిటిసి కక్కేర్ల రాధిక రాజు గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ, పిఎ సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, అలువాల రవి, రేవూరి జయపాల్ రెడ్డి, తనుగుల సందీప్, ముద్దం సాంబయ్య, పర్వతగిరి రాజు,కంచె రవికుమార్, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలం నుండి మడికొండలో జరుగుతున్న జన జాతర పార్లమెంటు ఎన్నికల కోసం వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనుచున్న మహాసభకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారము మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్యం ప్రకాష్ రెడ్డి, మండల కాంగ్రెస్ కన్వీనర్ పోలేపాక శ్రీనివాస్, దుబాసి రాజేందర్, దామెర శంకర్ , కిన్నెర కోటి, రాస మల్ల కిరణ్ ,సబిరం పోశయ్య, బిక్షపతి, లింగారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

పర్వతగిరి : మడికొండలో జరిగే భారీ జన జాతర సభకు మండలం లోని ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు.ఈ క్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య 2 లక్షల భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్య

నవతెలంగాణ-కాశిబుగ్గ

అంగన్ వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటలతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ / తెలుగు మీడియాలలో విద్యను అందిస్తున్నామని ఐసిడిఎస్ సూపర్ వైజార్ జక్కుల లావణ్య అన్నారు. బుధవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్ అంగన్ వాడి కేంద్రంలో "ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే" కార్యక్రమాన్ని నిర్వహించగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లావణ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 నాటికి ప్రపంచవ్యాప్తంగా మూడు మరియు నాలుగు సంవత్సరాల వయసు గల పది మంది పిల్లలలో నలుగురు మాత్రమే బాల్య విద్యకు హాజరవుతున్నారని మిగతా పిల్లలకు కూడా బాల్య విద్యను అందించవలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు మహిళలు పాల్గొన్నారు.

26న సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూరు

26న మండలం సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ మార్క సుమలత అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కావున సభ్యులు వీలు కల్పించుకొని సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు. సమస్త మండల స్థాయి అధికారులు సర్వసభ్య సమావేశమునకు ముందు రోజు గురువారం సాయంత్రం మూడు గంటల లోపు తమ శాఖలకు చెందిన నోట్స్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందజేయాల్సిందిగా ఎంపిడిఓ కోరారు.


మే 3న మండల సభ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో మే 3న ఉదయం 10:30 నిమిషాలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఫణిచంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు విధిగా హాజరుకావాలని కోరారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-ఖానాపురం



తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని అశోక్ నగర్ గిరిజన సంక్షేమ సైనిక పాఠశాల,బుధరావుపేట లోని ఆదర్శ పాఠశాల,కేజీవిబి జూనియర్ కళాశాల, మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబర్చారు. సైనిక పాఠశాలలో ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 89.18 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మొత్తం 75మంది విద్యార్థులకు గాను 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఎంపీసీ లో 982 మార్కులతో ప్రథమ స్థానంలో,అంగడి శివ 979 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ శ్రీనివాస స్వామి తెలిపారు.ఆదర్శ పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మొత్తం 78మంది విద్యార్థులకుగాను 67మంది వి ద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా బైపిసి రెండవ సంవత్సరంలో మరిపెద్ది సా యిప్రియ 971 మార్కులు,ఎంపిసిలో కందికొండ వర్షిత 964మార్కులు, సీఈసీ లో 809 మార్కులు ప్రథమ సంవత్సరం లో 78మంది విద్యార్థులకు గాను 67మంది ఉత్తీర్ణత సాధించగా,మొదటి సంవత్సరంలో ఎంపిసిలో శివదుర్గ 435 మార్కులు, బైపీసీలో బానోత్ దివ్య 430 మార్కులు,సీఈసీ లో బొల్లికొండ శ్రీవల్లి 466 మార్కులతో మొదటి స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపాల్ సధాకర్ రెడ్డి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఇంటర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న వి ద్యార్థులు ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ శ్రీ ధర్ తెలిపారు. బుధవారం ప్రకటించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలి తాల్లో ఆర్. లావణ్య 874 మార్కులు సాధించగా, టి. రాజ్ కుమార్ 634, కే.శివాని 614 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవ త్సరంలో ఎండి.యాసిన్ 341, వీ.ప్రవళిక 334 మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ అభినందించారు.

ప్రణాళికాబద్ధంగా పోలింగ్‌కు సన్నద్ధం కావాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పన పై ప్రత్యేక శ్రద్ధ
- ప్రతీ ఓటరుకు ఓటర్ స్లిప్పు అందేలా పక్కా చర్యలు



నవతెలంగాణ-వరంగల్

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ పి.ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణిల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఏప్రిల్ 26వ తేదీ నాటికి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్‌స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చ ర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈవీఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమిషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రూపొందించి, ఇంటి వద్ద ఓటింగ్ దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అన్నారు.

ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని సూచించారు. 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఇబ్బందులకు గురైతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సన్నద్ధంగా ఉండాలని అన్నారు.

పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ శాతంపై 3 గంటలకు, 5 గంటలకు అందించే నివేదికలు పక్కాగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి అనుమానాలకు దారి తీసే విధంగా అధికారుల వ్యవహారం ఉండవద్దని అన్నారు. సమావేశంలో వర్ధన్నపేట, నర్సంపేట ఏఆర్ ఓ లు సిదం దత్తు, కష్టవేణి, జిల్లా నోడల్ అధికారులు కౌసల్యాదేవి, రామి రెడ్డి, సంజీవ రెడ్డి, సత్య వాణి, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వనారాయణ, రమేష్, చంద్రశేఖర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులను బీఎల్‌వోలు విధిగా అందించాలి

- హనుమకొండ అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి

మే 13వ తేదీన జరగనున్న లోక్ సభ ఎన్నికలలో ఓటు వేసేందుకు ఉపయోగపడే ఓటరు సమాచార స్లిప్పులను బూత్ స్థాయి అధికారులు(బీఎల్వో) సంబంధిత పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు అందజేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బీఎల్వోలకు ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు ఎన్నికల్లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం, ఇతర సమాచారం ఉండే ఓటరు సమాచార స్లిప్పులు దోహద పడతాయన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను ఈ నెల 25వ తేదీ నుండి మే 8వరకు ప్రతి ఓటరు కు అందజేయాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను సంబంధిత వ్యక్తులకు, కుటుంబ సభ్యులకు అందించి సంతకాలు తీసుకోవాలన్నారు. వేరే ఎవరికీ కూడా ఏకమొత్తంగా అందించకూడదన్నారు. ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు బీఎల్వో లు కృషి చేయాలన్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచడంలో బిఎల్వోల పాత్ర



కీలకమన్నారు. సెక్టార్ అధికారులు కూడా సంబంధిత పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ పూర్తిస్థాయిలో జరిగే విధంగా కృషి చేయాలన్నారు. గతంలో కంటే ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా బిఎల్వోలు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని బిఎల్వోలకు ఓటరు సమాచార స్లిప్పులను అందజేశారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఏఆర్వో, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, హనుమకొండ కాజీపేట తహసిల్దార్లు విజయ్ కుమార్, బావ్ సింగ్, బిఎల్వోలు పాల్గొన్నారు.

కుక్కల బెడద నివారణకు శాశ్వత చర్యలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

డివిజన్ లో కుక్కల బెడద నివారణకు శాశ్వత చర్యలు తీసుకునేల తన వంతు ప్రయత్నం చేస్తానని గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి అన్నారు. డివిజన్ పరిధిలోని ఉర్సు, కరీమాబాద్, చాకలి వాడ, ప్రతాప్ నగర్ కుమ్మరి వాడ తదితర ప్రాంతాలలో మున్సిపల్ సిబ్బంది బుధవారం వీధి కుక్కలను బంధించి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా డివిజన్ లోని పలు ప్రాంతాల్లో చిన్నపిల్లలను మహిళలను స్థానిక ప్రజలను వీధి కుక్కలు కరుస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నయని వీధి కుక్కల వల్ల ఎంతోమంది ఆసుపత్రుల పాలయ్యారని అన్నారు. ఇదే విషయాన్ని తాను మున్సిపల్ అధికారుల దష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి బుధవారం వీధి కుక్కలను పట్టుకెళ్లారని, భవిష్యత్తులో సమస్య శాశ్వత పరిష్కారానికి తన వంతు కషి చేస్తానన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో అపోలో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం అపోలో హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో కళాశాలలో పనిచేస్తున్న బోధన, బోధ నేతర, విద్యార్థులకు ఉచితంగా షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని, ఆధునిక జీవన విధానంలో, తీసుకునే ఆహారంతో, వాతావరణ కలుషితం వల్ల అనేక వ్యాధులు సంక్రమిస్తున్నాయని, ఏ వ్యక్తి అయినా ఆరోగ్యంగా ఉంటేనే తాను అనుకునేది సాధించగలుగుతారని, కాబట్టి ఆరోగ్యపరిరక్షణ విషయంలో ప్రతి ఒక్కరు ముందుచూపుతో వ్యవహరించాలన్నారు. ఈ ఉచితక్యాంపులో కళాశాలలో పనిచేస్తున్న అందరూ చెకప్ చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అపోలో హెల్త్ కేర్ డాక్టర్. ప్రవీణ్ రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, కళాశాల పిఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అగ్రికల్చర్ విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-హసన్‌పర్తి



అనారోగ్యంతో అగ్రికల్చర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం హసన్ పర్తిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సురేష్, మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం. మండల కేంద్రానికి చెందిన పోతరాజు ప్రభాకర్‌కు ఇద్దరు కూతుళ్ళు. పెద్ద కూతురు ఆశాజ్యోతి ఫార్మసీ, చిన్న కూతురు తనూజను అగ్రికల్చర్ పాలిటెక్నిక్ చదివించాడు. ప్రభాకర్ దంపతులిద్దరూ తమ రెక్కలకష్టంతో ఇద్దరు ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించి జీవితంలో స్థిరపడేలా కషి చేశారు. పెద్దకూతురు ఆశాజ్యోతి హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. చిన్న కూతురు తనూజ ములుగు రోడ్డు లోని వ్యవసాయ క్షేత్రంలో తాత్కాలిక ల్యాబ్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తోంది. ఎదిగిన ఇద్దరు ఆడపిల్లలు ఇంటికి పెద్ద దిక్కులా నిలబడుతూ అనుకునేలోపే ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. చిన్న కూతురు తనూజ(23) అనారోగ్యం ఆమెను ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించింది. దీంతో తనూజ ఆరోగ్యం సహకరించక పోవడంతో మంగళవారం రాత్రి మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. మృతురాలి తండ్రి ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెక్టర్ సురేష్ తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థినీలు

నవతెలంగాణ-ఆత్మకూరు




రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలం లోని పలుగ్రామాల విద్యార్థినీలు సత్తా చాటారు. మండలం లోని కామారంకు చెందిన మూల ప్రవీణ్ కూతురు మూల సిరిచందన హనుమకొండ లోని ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సెంటర్ డే కాలేజీలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతుంది ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 466/470 మార్కులు సాధించి టాపర్ నిలిచింది. హౌజుబుజుర్గుకు చెందిన దుప్పటి శంకర్ కుమార్తె దుప్పటి అక్షయ చిట్యాల మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో బైపీసీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఫలితాల్లో 898/1000 మార్కులు సాధించి టాపర్ నిలిచారు. ఇరువురికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

30న చింతనెక్కొండలో నేత్ర వైద్యశిబిరం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతానెక్కొండలో నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం బ్రాంచ్ ఆధ్వర్యం ఈనెల 30న సంఘ కార్యాలయం లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు శరత్ కంటి ఆసుపత్రి హనుమకొండ వారి సౌజన్యం తో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య తెలిపారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఖానాపురం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఈగల భారతి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ స్వపరిపాలన కోసమే గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారని అన్నారు. గ్రామాలలో ప్రజలకు పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించడంలో కషి చేయాలన్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలాంటివని, దేశ ఆర్థిక అభివద్ధి సాధించాలంటే గ్రామాలు అభివద్ధితోనే సాధ్యమని గ్రామ అభివద్ధిలో పంచాయతీ కార్యదర్శి ముఖ్యభూమిక పోషిస్తారని అన్నారు. గ్రామంలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యల పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సిబ్బందికి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పథ్వీరాజ్, పంచాయతీ కార్యదర్శులు రజిత, సుప్రజ, అనిత, హైమ, ఉష, అమీద బేగం, ప్రవంతి, శ్యామల, యుగేందర్, సురేష్, రాంబాబు, బాలు, సుధాకర్, రవి లతోపాటు ఆఫీస్ సబార్డినేట్స్ సుజాత, రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ గుణశ్రీ పాల్గొన్నారు.

ఆత్మకూరు : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ పురస్కరించుకొని బుధవారం ఆత్మకూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి మేడా యాదగిరి అధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పంచాయతీ అధికారి సీఎచ్ చేతన్ కుమార్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా చెతన్ కుమార్ మాట్లాడుతూ మండల అభివద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. ప్రతి గ్రామాన్ని ఆ గ్రామ ప్రజలు స్వయంగా పరిపాలించుకునేందుకు పంచాచతీరాజ్ వ్యవస్థ ఏర్పడిందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మేడ యాదగిరి, కారోబార్ రాంబాబు, గ్రామ మల్టీ పర్పస్ సిబ్బంది పాల్గొన్నారు. తదనంతరం సఫాయి కార్మికులకు శానిటేషన్ మెటీరియల్ పంపిణీ చేశారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన కందం నరసింగా రావు ఇటీ వల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు రడం భరత్ పరామర్శించి రూ.5 వేలు, 25 కిలోల బియ్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్‌రెడ్డి కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రూ.3 వేల ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన యాదన్న రాజమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న సామాజికవేత్త అల్లంబాలిరెడ్డి, పెగళ్లపాటి లక్ష్మీనారాయణ ఇరువురు రూ.5వేల చొప్పున బాధిత కు టుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

స్టేట్ 6 ర్యాంక్ సాధించిన ఆర్‌డిఎఫ్ విద్యార్థి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ వనిత అచ్యుత పాయ్ ఆర్ డి ఎఫ్ జూనియర్ కళాశాల విద్యార్థి బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ తెలిపారు. మొదటి సంవత్సరంలో టాపర్‌గా ఎంపీసి విభాగంలో చిమ్మ కార్తీక్ 463/470, జోష్న 462/470, బీపీసి విభాగంలో జి. సాత్విక 427/440, రేవతి 419/440, సిఈసి విభాగంలో చిమ్మ కావ్య 422/500, రెండవ సంవత్సరంలో ఎం పీ సి విభాగంలో భీమని రమ్యశ్రీ 954 మరియు ఎస్. అశ్విత 944/1000 బీ పీ సి విభాగంలో పాము వైష్ణవి 953/1000, కొయ్యడ అక్షయ 931/1000, సిఈసి విభాగంలో సాయి చరణ్ 945/1000 సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. మొత్తం మొదటి సంవత్సరంలో 65శాతం ఉత్తీర్ణతకాగా రెండవ సంవత్సరంలో 89.శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించటానికి సహాయ సహకారాలు అందించిన తల్లిదండ్రులకు, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజు, సత్యనారాయణ, శ్రీనివాస్ మహేష్, రాంబాబు మహిపాల్ రెడ్డి తదితరులు అభినందించారు.

కాంగ్రెస్‌లో చేరిన 55వ డివిజన్ కార్పొరేటర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ పరిధిలోని 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సంద ర్భంగా ఏఐసీసీ సెక్రటరీ రోహిత్‌చౌదరి కార్పొరేటర్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనవెంట పిసిసి వైస్ ప్రెసిడెంట్ కుమార్‌రావు, పిసిసి సెక్రెటరీ బొజ్జ సమ్మయ్య యాదవ్,ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపిటిసిల ఫోరం ప్రెసిడెంట్ వేం వాసుదేవ రెడ్డి,55 వ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సంగాల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బధిర యువతీ అదృశ్యం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని మూడెత్తుల తండాకు చెందిన జాటోత్ శిరీష (16) మూగ, చెవిటిది. తను గత 6 నెలల క్రితం 2023 నవంబర్ 17న తన ఇంటి నుండి కనిపించకుండా పోయినది. తప్పిపోయిన ఇట్టి విషయమై అమ్మాయి తండ్రి జాటోత్ బిచ్చ ఫిర్యాదు మేరకు పర్వతగిరి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అమ్మాయి గురించి ఆచూకీ తెలిసినవారు 8712685242, 81712 685028 నంబర్లకు తెలుపగలరు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం కన్నె సరోజన కొమురయ్య కుమారుడు రవీందర్-మమత దంపతులు తమ వంతు సహాయంగా విరాళం రూ.21,116లు ఆలయ కమిటీ నిర్వాహకులకు బుధవారం అందజేశారు.